నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
27 శనివారం, ఏప్రిల్ 2024 పేజీలు: 08

## శ్రీ కోదండ రాముని పుష్పయాగం



8 లో

## ఆరాచక వైకాపా పాలనను తరమి కొట్టండి

### బద్వేలు ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోశన్న



బద్వేలు, మేజర్‌న్యూస్ : నామినేషన్ రోజు జరిగిన ర్యాలీలో భారీ ఎత్తున ప్రజలు పాల్గొనడంతో కూటమి అభ్యర్థి బొజ్జ రోశన్న ప్రచారంలో జోరు పెంచారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆయన బద్వేలు పట్టణంలోని ఎగువ బ్రాహ్మణవీధి, దిగువ బ్రాహ్మణవీధి, పూలబావి వీధి, అప్పరాతివీధి తదితర ప్రాంతాలలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బొజ్జ రోశన్న మాట్లాడుతూ మాట మాట్లాడితే బటన్ నొక్కి డబ్బులు పంచామని ఆర్భాటంగా చెప్పుకునే వైసిపి నేతలు నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా పట్టణంలో మౌలిక సదుపాయాలకల్పన, నిరుద్యోగ నిర్మూలన తదితర అంశాలపై పల్లెత్తైన మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. పెద్ద చెరువుకు సోమేశిల జలాలను తరలించి నియోజకవర్గ రైతాంగానికి సాగునీరు అందించే బృహత్ పథకం కర్షకుల పాలిట కలగా మిగిలి పోయిందన్నారు. ఇంటింటికి రేషన్ పంచే వాహనాలు ఎప్పుడో షెడ్డుకు చేరాయని 108 వాహనాలు నిర్వహణకు నోచుకోక నీరసించి పోతున్నాయన్నారు. వాలంటీర్లు లేకపోతే పెన్షన్లు కూడా పంచుకోలేమని నిసిగ్గుగా ఒప్పు కోవడంతోపాటు వృద్ధుల మరణాలను పెన్షన్ పథకానికి ముడిపెట్టి మరోమారు జగన్ శవ రాజకీయాలకు తెరలేపారన్నారు. హస్తవ్యస్తపాలనతో ప్రజాదరణ కోల్పోయిన జగన్ అబద్ధాలు దాడుల డ్రామాలు వంటి చౌకబారు ప్రయత్నాల ద్వారా ప్రజలకు మరింత దూరం అవుతున్నారన్నారు. పట్టణ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగలరెడ్డి మాట్లాడుతూ గడచిన ఐదేళ్లుగా పరదాల మాటున పాలనను నిర్వహించిన జగన్మోహన్ రెడ్డి ఎన్నికలు రాగానే బస్సు యాత్ర పేరుతో ప్రజలను మరో మారు మోసగించేందుకు జగన్మోహన్ రెడ్డి విఫలయత్నం చేస్తున్నరన్నారు. ప్రముఖ న్యాయవాది పివిఎన్ ప్రసాద్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి అవినీతికి అక్రమాలకు నిలిచిన జగన్మోహన్ రెడ్డి పాలనలో లాండ్ ఆర్డర్ పూర్తిగా అదుపును కోల్పోయిందని కబ్జాదారులే వైసిపి అభ్యర్థులుగా మరో మారు ప్రజల ముందుకు వస్తున్న అంశాన్ని ఓటర్లు గుర్తుపెట్టుకోవాలన్నారు. మైనార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ షరీఫ్ మాట్లాడుతూ కేవలం అధికార వైసిపి పార్టీ అరాచకాలను ఎన్నికలలో ఎదుర్కొనేందుకే కేంద్రంలో ఉన్న అధికార పార్టీతో తెలుగుదేశం పార్టీ జతకట్టిందన్న అంశాన్ని మైనార్టీ సోదరులు గ్రహించాలని జనసేన మద్దతుతో రానున్న ఎన్నికలలో మంచి విజయాన్ని సొంతం చేసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేత సింగరయ్య సింగసాని గురురాజా సింగసాని విజయ్ కుమార్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు ఝాన్సీ యాదవ్ బిజెపి, టిడిపి. జనసేన నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి అభివృద్ధికి నాది హామీ

### కూటమి విజయంలో కమ్మ సామాజిక వర్గానిది కీలకపాత్ర
### రాజంపేట పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి




మదనపల్లె,మేజర్‌న్యూస్ : ఏపీలో కూటమి అభ్యర్థుల విజయంలో కమ్మ సామాజికవర్గం కీలక పాత్ర పోషించనున్నట్లు మాజీ ముఖ్యమంత్రి రాజంపేట పార్ల మెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అన్నమయ్య జిల్లా, మదన పల్లి పట్టణం, శ్రీకృష్ణ కళ్యాణ మండపం నందు కమ్మ సామాజిక వర్గం ఆత్మీయ సమావేశానికి ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషాతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఐదేళ్ల పాలన కాలంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కమ్మ వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేశారన్నారు. ఒక్క అవకాశం పేరుతో గద్దెనెక్కి రాష్ట్రాన్ని విచ్చినం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అరాచకాలు,దౌర్జన్యాలు తప్ప ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. కేవలం కేంద్ర ప్రభుత్వం నిధులతో జరుగుతున్న అభివృద్ధిని తాము చేసినట్లు వైకాపా నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. ఈసారి అందరం కలిసికట్టుగా పనిచేసి ఉమ్మడి ప్రభుత్వం అధికారమే లక్ష్యంగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ అంటే అన్ని కులాలవారు ఒక కుటుంబంగా పనిచేయడం ఆనవాయితీ అన్నారు. అయితే గత 15 సంవత్సరాలుగా మదనపల్లెలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాకపోవడం బాధాకరమన్నారు. ఈసారి ఆ లోటును భర్తీ చేయడమే లక్ష్యంగా అందరూ సమిష్టిగా పని చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తానని హామీ ఇచ్చారు. కమ్మ సామాజిక వర్గానికి చెందినవారితో తనకు మంచి అనుబంధం ఉందని,ఆ అనుబంధమే విజయానికి పునాదిగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాచకొండ బాబురెడ్డి, మిట్స్ కళాశాల ఎన్.విజయ్ భాస్కర్ చౌదరి, నాదెండ్ల ద్వారకనాథ్,నాదెండ్ల విద్యాసాగర్, రాటకొండ గురుప్రసాద్, మార్పూరి సుధాకర్ నాయుడు, గంగారపు గౌతమ్ రెడ్డి, ఆర్.జె.వెంకటేష్, శ్రీరామ్‌చిన బాబు, శ్రీరామ రామాంజనేయులు,మార్పూరి వరుణ్, రాటకొండ విష్ణువర్ధన్ రెడ్డి,ఓసూరి కిరణ్ కుమార్, మార్పూరు తేజ, నవీన్ పెరవలి,నిరంజన్ (నాని),వరుణ్ మార్పురి, క్రాంతి, మహేష్ రాటకొండ,అరుణ్ తేజ (చింటూ) గగన్, సాయి, చరిత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీని ఆదరించండి

### సూపర్ సిక్స్ పథకాలతో సంక్షేమం...
### తంబళ్లపల్లి టీడీపీ అభ్యర్థి దాసరపల్లి జయచంద్ర రెడ్డి



బి. కొత్తకోట, మేజర్‌న్యూస్ : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని తెలుగుదేశం, జనసేన, భాజాపా పార్టీల ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి కోరారు. శుక్రవారం బి. కొత్తకోట మండలం గట్టు గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా గట్టు గ్రామంలో మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైయస్సార్సీపీ ఐదేళ్ళ పాలన మహిళల పాలిట శాపమయ్యిందన్నారు. రాష్ట్రంలో మహిళల మిస్సింగ్ కేసులు పెరిగాయని మండిపడ్డారు. తల్లిని, చెల్లిని తరిమేసినవాడు మహిళలకు ఏం చేస్తాడని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా రానున్న ఎన్నికల్లో యన్డియే కూటమి అభ్యర్థులకు ఓటు వేయాలని ఒక ఓటు సైకిల్ గుర్తు పైన మరొక గుర్తు కమలం గుర్తు పైన వేయాలని కోరారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో సంక్షేమం, అభివృద్ధి, సాధ్యమవుతుందన్నారు. టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పర్విన్ తాజ్

4లో

## రాబోయేది కూటమి ప్రభుత్వమే

### శ్రీనివాసులు రెడ్డి చేతుల మీదుగా టీడీపీ కార్యాలయం ప్రారంభం



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్: మే నెలలో జరిగే ఎన్నికలలో ప్రతి ఒక్కరూ టిడిపికి ఓటు వేయాలని, పార్టీలో వర్గాలు వర్గ విభేదాలు లేవని, టిడిపి పార్టీ అనేది ఒక పార్టీ, కుటుంబం లాంటిదని జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రొద్దుటూరు టిడిపి పట్టణ అధ్యక్షులు జబీపుల్లా ఆధ్వర్యంలో మున్సిపల్ 22వ వార్డు హైదర్ ఖాన్ వీధి నందు నూతన టిడిపి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి కడప జిల్లా అధ్యక్షులు శ్రీనివాసుల రెడ్డి, టిడిపి ఇన్‌చార్జి జీవీ ప్రవీణ్ కుమార్ రెడ్డి. ఈ ప్రారంభోత్సవ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది అని, అనుభవజ్ఞుడైన బాబు, యువనాయకుడు లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రం పురోగతివైపు అడుగు వేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ఎన్నికలలో ప్రతి ఒక్కరు ఒక సైనికుడిగా పనిచేసి టిడిపిని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, తన వెంట నడిచి ఇబ్బంది పడ్డ నాయకులకు కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. టిడిపి కడప జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ, ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి నాయకులతో చంద్రబాబు చర్చించారని, రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం రాగానే ఇక్కడి నేతలకు సముచిత స్థానం గౌరవం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు, కావున ఇక్కడి నాయకులు కలిసి పని చేయాలని కోరారు. ఉమ్మడి కడప జిల్లాలో మెజారిటీ స్థానాలు టిడిపి కైవసం చేసుకుంటుందని ఆయన జోస్యం చెప్పారు. నియోజకవర్గ

# జోరుగా వైయస్ కుటుంబ సభ్యుల ఇంటింటి ప్రచారం



పులివెందుల టౌన్ మెజర్ న్యూస్:పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ఎమ్మెల్యే గా వైయస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ గా వైయస్ అవినాష్ రెడ్డి ల గెలుపు కోసం మున్సిపల్ వైసిపి ఇన్చార్జి మనోహర్ రెడ్డి,ఆయన సతీమణి ప్రమీల పట్టణంలోని గుంత బజారు, సీయోనుపురం, జెండా మాను వీధి, ఇస్లాంపురం తదితర ప్రాంతాలలో ఇంటింటా తిరుగుతూ మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టినటువంటి పథకాలను గురించి వివరిస్తూ దానివల్ల జరిగినటువంటి మంచిని తెలియజేశారు. అనంతరం ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి, మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్,వైస్ చైర్మన్ ఆఫీస్, సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, వైయస్సార్ ట్రస్ట్ చైర్మన్ ఇరికిరెడ్డి వీరారెడ్డి, డేనియల్, రియల్ టర్ హరినాథ్, ఇతర వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జెబీఎన్పి అభ్యర్థి నామినేషన్ను ఆమోదించిన రిటర్నింగ్ అధికారి

కడప సిటి మేజర్ న్యూస్: జై భారత్ నేషనల్ పార్టీ (జె బీఎన్ పి)అభ్యర్థిగా పులివెందుల నియోజకవర్గ అసెంబ్లీ స్థానాని రెండు రోజుల క్రితం తాను నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని, దాన్ని స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆమోదించినట్లు దాసరి రవిశంకర్ ఒక ప్రకటనలో సంతోషాన్ని వ్యక్తం చేశారు తన మీద నమ్మకంతో ఓటర్లు ఇచ్చిన ధైర్యంతో తమ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జేడీ లక్ష్మీనారాయణ ఇచ్చిన స్ఫూర్తి తో తాను పులివెం దుల నియోజక వర్గ అసెంబ్లీ అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగిందని చెప్పారు. శుక్రవారం నామినేషన్ల స్క్రూటినీ చేసిన తర్వాత సంబంధిత రిట ర్నిం గ్ అధికారి తన నామినే షన్ను ఆమోదించడం జరిగిందని రవిశంకర్ చెప్పారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు బి ఫారం ఇచ్చి రాజకీయ అవకాశం కల్పించిన అధ్యక్షుడు జేడీ లక్ష్మీ నారాయణకు రవిశంకర్ కృతజ్ఞతలు తెలిపారు

# కూటమి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం



యర్రగుంట్ల మేజర్ న్యూస్ నగర పంచాయతీ పరిధిలోని 8, 9 కౌన్సిల్ వార్డుల నందు కూటమి అసెంబ్లీ అభ్యర్థి ఆది నారాయణ రెడ్డి సతీమణి అరుణ శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మునుపు ఎమ్మె ల్యే మాజీ మంత్రి పనిచేసిన సమయంలో ఆదినారాయణ రెడ్డి చేసిన అభి వృద్ధిని చూసి ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. కూట మి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులైన ఆదినారాయణ రెడ్డి, భూపేష్ రెడ్డిను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఆదినారాయణ రెడ్డి, సుధీర్‌రెడ్డి పరిపాలనలో చేసిన అభివృద్ధిని ప్రజలు గమనించాలని తెలిపారు. కార్య క్ర మంలో జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ జగదీష్, మల్లు గోపాల్ రెడ్డి, గంగా ధర్ రెడ్డి, వెంకట సుబ్బయ్య, సూర్యనారాయణ రెడ్డి, లాడ్జి అంకిరెడ్డి, లక్ష్మీ నారాయణ, హరిఓబుల్ రెడ్డి, నిర్జీ షరీఫ్,రమేష్ రెడ్డి,జనసేన జగదీష్, మాబు, రాజారెడ్డి టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీలో చేరిన ఓదివేడు కావలిపల్లి వాసులు

వీరబల్లి మేజర్ న్యూస్ రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలం ఓదివేడు గ్రామం కావలిపల్లెకు చెందిన సాయికుమార్ రాజు ఆధ్వర్యంలో కుమ్మరపల్లె రామయ్య,మహేశ్వర రాజు, బాలరాజు, రఘునాథ రాజు రాజం పేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి శ్రీ సుగవాసి బాల సుబ్ర మణ్యం సోదరుడు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి టిటిడి పాలక మండలి మాజీ సభ్యులు సుగవాస ప్రసాద్ బాబు సమక్షంలో తెలుగు దేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు ఈకార్యక్రమంలో రవిరాజు, హరినాధరాజు, సదశివరాజు,మహేంద్ర రాజు,రఘురామ రాజు పాల్గొన్నారు

# యువత భవితకు భరోసా చంద్రబాబు

## మారెడ్డి జయ భరత్ రెడ్డి



తొండూరు మేజర్ న్యూస్:పులివెందుల నియోజకవర్గం తొండూరు మండలంలోని బూచుపల్లె గ్రామం నందు కడప పార్లమెంట్ అభ్యర్థి భూపేష్ రెడ్డి తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పులివెందుల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి) సోదరుడు మారెడ్డి జయ భరత్ రెడ్డి,. ఈ సందర్భంగా జయ భరత్ రెడ్డి మాట్లాడుతూ యువతకు బంగారు భవితకు భరోసా తెలుగుదేశం పార్టీ అని రాబోయే ఎన్నికల్లో టీడీపీ కుటమీ అభ్యర్థులు పులివెందుల ఎమ్మెల్యే అభ్యర్థిగా మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి) ని, కడప పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా భూపేష్ రెడ్డి ని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొండూరు మండల టీడీపీ అధ్యక్షుడు శివ మోహన్ రెడ్డి,బూచుపల్లె టీడీపీ నాయకులు క్లస్టర్ ఇంచార్జి నరాల రవికుమార్ రెడ్డి, తదితరటీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైకిల్ గుర్తుకు ఓటెయ్యండి

## ఇంటింటా ప్రచారంలో కల్పనా రెడ్డి



ములకలచెరువు, మేజర్ న్యూస్, ఏప్రిల్26: ములకలచెరువు మండల కేంద్రంలోని నల్లగుట్టలో శుక్రవారం టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి సతీమణి కల్పనా రెడ్డి ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా తంబళ్లపల్లి నియోజక`వర్గంలో రాబోయే ఎన్నికలు నేపథ్యంలో టీడీపీ ప్రవేశ పెట్టిన ఉమ్మడి మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల్ని ప్రజలలోకి తీసుకెళ్లి వివరిస్తూ దాసరిపల్లి జయచంద్ర రెడ్డికి ఎమ్మెల్యేగా ఒక్క సారి అవకాశం ఇవ్వాలని ఆమె కోరారు. గ్రామంలో వున్న ప్రతి కార్యకర్త తెలుగుదేశం,జనసేన, బీజేపీ పార్టీ గెలుపు లక్ష్యంగా పనిచేసి టిడిపి ఉమ్మడి అభ్యర్థి జయచంద్ర రెడ్డి కి సైకిల్ గుర్తుపై, ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి కి కమలం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి ఒక అవకాశం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలోమండల కన్వీనర్ పాలగిరి సిద్ధా, ఎమ్. సునీతమ్మ, పి. సుజాతమ్మ, సి.జానకి, డి.కిరణ్ మై, వెంకటలక్ష్మి, కె. లక్ష్మీ ప్రసన్న, సి.కేశవులు, సి.చెన్న కృష్ణ, కట్ట హరి. వి.సోము, విజయ్,అన్వర్ భాష, నన్నేసాబ్, మాలిక్, ప్రతాప్‌నాయుడు, మారువేణి. మధు. గోద్దుమరి. రవి, కుల్లయ్యప్ప, రెడ్డివారిపల్లి ప్రతాప్, డి.సూరి, సయ్యద్ అలీ. పటాన్ సైఫుల్ల. జి. గౌతమ్‌యాదవ్, మహేష్, భాష టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 9 గ్యారెంటీలు

## డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

వేంపల్లె మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 9 గ్యారెంటి పథకాలు అమలు చేస్తుందని ఏపిసిసి మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 5 గ్యారం టీ పథకాలతో కర్ణాటక, 6 గ్యారంటీ పథకాలతో తెలంగాణలో అధికారంలోకి వచ్చినట్లే 9 గ్యారంటీ పథకాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం లోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని వైకాపా, టిడిపి, జనసేన లు బిజెపికి కట్టుబానిసలని పేర్కొన్నారు. విభజన హామీలు అమలు చేసే సత్తా ప్రాంతీయ పార్టీలకు లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రగతిపథంలో నడవా లంటే హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

## ఇసి దినేష్ రెడ్డి



వేముల మేజర్ న్యూస్:సిఎం జగన్ ప్రభుత్వం లోనే అన్ని వర్గాలకు న్యాయం జరిగింది అని,దేశం లో ఎక్కడ లేని విధంగా మహిళలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో,నామినేటెడ్ పోస్టులలో 50 రిజర్వేషన్ కల్పించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిది అని ముఖ్యమంత్రి భామర్థి, ప్రముఖ వైద్యులు ఇసి దినేష్ రెడ్డి అన్నారు.వేముల మండలంలో 9వ రోజు మబ్బు చింతల పల్లి, తుమ్మలపల్లి నందు శుక్రవారం సాయంకాలం ప్రముఖ వైద్యులు ముఖ్యమంత్రి భామర్థి ఇసి దినేష్ రెడ్డి ఎన్నికల ప్రచారంను వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబ శివారెడ్డి,వేముల జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి,కడప జిల్లా గ్రంథాలయ చైర్మెన్,వేముల మండల పరిశీలకులు లింగాల రామలింగ రెడ్డి,పిసిబి సభ్యులు మరక శివ కృష్ణ రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,యువ నాయకులు నాగెళ్ళ పవన్ విశ్వేశ్వర్ రెడ్డి,హర్ష వర్ధన్ రెడ్డి, జేసీయస్ కన్వీనర్ బొజ్జ శివశంకర్ రెడ్డిలతో కలిసి ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ మరోసారి ఆశీర్వదించాలి అని,పేద ప్రజల సంక్షేమం కోసం పని చేస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ మద్దతు ఇచ్చి మరోసారి జగన్ మోహన్‌రెడ్డినీ ఆశీర్వదించి ముఖ్యమంత్రిగా చేసుకోవాలి అని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నరసింహ రెడ్డి, ఎం పీపీ భర్త చల్లా వెంకట నారాయణ, ఎంపీటీసీ బాబ్ జాన్, చందమల్ రెడ్డి, హేమాద్రి, సర్పంచ్‌లు శ్రీనివాసులు, రంగనాథము, నగప్ప, బొజ్జ మల్లారెడ్డి, లక్ష్మిరెడ్డి, మహేశ్వర్ రెడ్డి, గంగరాజు, యువ నాయకులు నాగెళ్ళ మహేశ్వర్ రెడ్డి, ఇసి మహేశ్వర్ రెడ్డి, రామిరెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి,లాయర్ హరినాథ్ రెడ్డి, కల్లూరు నిరంజన్ రెడ్డి, జేసియస్ మండల కన్వీ నర్ వర్ర రవీంద్రా రెడ్డి, చల్లా సునీల్ కుమార్, మాజీ సొసైటీ అధ్యక్షులు శివ శంకర్ రెడ్డి, రామ సుబ్బా రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, బస్ సుబ్బారెడ్డి, విశ్వం, లక్ష్మణ, శ్రీధర్, రము లయ్య, ఇమ్రాన్ పాల్గొన్నారు.

# జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ డైలీ రిపోర్ట్..!

కడప, ఏప్రిల్ 26 : జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లం ఘనపై.. మొత్తం 632 ఫిర్యాదులు అందగా.. 629 ఫిర్యాదులకు పరిష్కారం అందించామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమా వళి ఉల్లంఘనలపై వేర్వేరు ఫిర్యాదు వేదికల ద్వారా అందిన ఫిర్యాదులపై జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగుతోంది. అందులో భాగంగా.. 26-04-2024 (శుక్రవారం) మధ్యాహ్నం 2 గంటలకు.. జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్.. ఫిర్యాదుల పరిష్కార నివేదికను విడుదల చేయడం జరిగింది. మొత్తం 632 ఫిర్యాదులు అందగా.. 629 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది. 3 ప్రోగ్రెస్ లో ఉన్నాయి.

సి.విజిల్ ద్వారా మొత్తం 400 కేసులు నమోదు కాగా అందులో 248 నిజనిర్ధారణ కాగా, 151 నిరాధారమైనవిగా గుర్తించడమైనది.

ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి., పోలీసు ఎన్ఫోర్స్మెంట్ టీమ్స్ ద్వారా చేపట్టిన సీజర్ మేనేజ్మెంట్ ప్రక్రియ ద్వారా కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి (26-04-2024)వరకు.. జిల్లా వ్యాప్తంగా రూ.3,79,57,685 ల మేర నగదు, రూ.7,65,71,042 ల విలువైన లిక్కర్, ఇతర వస్తువులను సీజ్ చేయడం జరిగింది. అలాగే 1,117 ఎఫ్.ఐ.ఆర్. కేసులు నమోదు చేయడం జరిగింది.

# సంక్షేమం కోసం ఆశీర్వదించండి

## ఎన్నికల ప్రచారంలో నిసార్ అహ్మద్



మదనపల్లె మేజర్ న్యూస్ : సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని మదనపల్లె నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహమ్మద్ కోరారు. రామసముద్రం మండలం, నారిగానిపల్లి, కొత్తయిండ్లు, ఎగువ బోయన పల్లిలో ఎన్నికల ప్రచారం జరిగింది. కార్యక్రమంలో భాగంగా నిసార్ వైసిపి నాయకులతో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో వైసిపిని ఆదరించాలని, నిసార్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. సంక్షేమ పథకాలు అభివృద్ధిని చూసి తనను ఒక్కసారి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, చిప్పిలి జగన్నాథరెడ్డి చిప్పిలి రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి మల్లి, రాచవీటి వారిపల్లి సర్పంచ్ మధు, శారదమ్మ, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన ఓదివేడు కావలిపల్లి వాసులు



వీరబల్లి మేజర్ న్యూస్ రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలం ఓదివేడు గ్రామం కావలిపల్లెకు చెందిన సాయికుమార్ రాజు ఆధ్వర్యంలో కుమ్మరపల్లె రామయ్య, మహేశ్వర రాజు, బాలరాజు, రఘునాథ రాజు రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి శ్రీ సుగవాసి బాలసుబ్రమణ్యం సోదరుడు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి టిటిడి పాలక మండలి మాజీ సభ్యులు శ్రీ సుగవాస ప్రసాద్ బాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు కార్యక్రమంలో రవిరాజు, హరినాధరాజు, సదశివ రాజు, మహేంద్ర రాజు, రఘురామ రాజు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థుల గెలుపు కోసం వడ్డెరలు ఐక్యతతో ముందుకు సాగాలి

## - వడ్డెర సంఘం నాయకుల తీర్మానం



కురబలకోట, మేజర్ న్యూస్ : ఎన్డీఏ కూటమి అభ్య ర్థుల గెలుపు కోసం వడ్డెరలు ఐకమత్యంగా ముందుకు సాగాలని వడ్డెర సంఘం నేతలు తీర్మానించారు. శుక్రవారం కురబలకోట మండలం, అంగళ్లు సమీపంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మదనపల్లె, తంబళ్లపల్లె నియోజకవరా్గలకు చెందిన వడ్డెర కులస్తుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ వడ్డెరల సంక్షేమం, అభివృద్ధి టీడీపీతోనే సాధ్య మన్నారు. చట్టసభల్లో రిజర్వేషన్లు, నామినేటెడ్ పదవులు,సీట్ల కేటాయింపులో పెద్దపీట వేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని కొనియాడారు. అలాంటి పార్టీని గెలిపించి అధినేత చంద్రబాబును సీఎంగా గెలిపించుకోవాల్సిన బాధ్యత వడ్డెర కులస్తులపై ఉందన్నారు. 2024 ఎన్నికలను ఛాలెంజ్‌గా తీసుకుని విజయం సాధించాలన్నారు. లేకుంటే భవిష్యత్తు తరాలు నష్టపోయే అవకాశం ఉందని గుర్తు చేశారు. తంబళ్లపల్లి, మదనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థులు జయ చంద్రా రెడ్డి, షాజహాన్ బాషా, ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బండి ఆనంద్, మూడోవార్డు ఇన్చార్జి శ్రీనివాసులు, రెడ్డెప్ప, నారాయణ, సూరి, చంద్ర, పద్మనాభం, శంకర నారాయణ, రాణాప్రతాప్, చౌడప్ప, సాంబశివ, రెడ్డిశేఖర్, రాందాస్, శ్రీనివాసులు,రామకృష్ణ,రెడ్డెప్ప పాల్గొన్నారు.

# వైకాపాకు చెందిన 40 కుటుంబాలు పుట్టా సమక్షంలో తెదేపాలో చేరిక



ఖాజీపేట మేజర్ న్యూస్: ఖాజీపేట మండలం పుల్లూరు పంచాయతీ పరిధిలోని కోటంగురాయపల్లె గ్రామానికి చెందిన వైకాపా నాయకులు కోర నాగిరెడ్డి,కోర పద్మావతి,ఓబుల్ రెడ్డి,దీపికి,నాగేష్ రెడ్డి,నాగరత్నం, సుబ్బారెడ్డి తదితర 40 వైకాపా కుటుంబాలు మైదుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి పుట్టా సుధాకర్ యాదవ్‌కు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి,గోవిందరెడ్డి, దుగ్గిరెడ్డి మురళీ మోహన్ రెడ్డి, ఎంపిటిసి భాస్కర్ రెడ్డి, సందుల నాగశివారెడ్డి, బుజ్జిరెడ్డి , ఖాజీపేట ఐటిడిపి మండల అధ్యక్షుడు పాపన మల్లికార్జున రెడ్డి , ప్రతాప్ రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి, కమలాపురం ఫరూఖ్, జండాల మహబూబ్ భాష, హబీబ్, ఖదీరుల్లా,అచ్చుకట్ల జిలాన్ భాష, మామిళ్ళ కృష్ణా రెడ్డి, ఇండ్ల సుబ్బారెడ్డి, పిచ్చినాయుడు, రామ సుబ్బయ్య , గంగి నాయుడు పాల్గొన్నారు.

# వైసీపీని మరోసారి గెలిపించండి

## రాచమల్లు కిరణ్ రెడ్డి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ : పేదల పక్షపాత వైసీపీని మరోమారు గెలిపించాలని స్థానిక వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సోదరుడు రాచమల్లు కిరణ్ కుమార్ రెడ్డి వ్యాపారస్తులను కోరారు. శుక్ర వారం ఆయన ప్రొద్దుటూరు నియోజకవర్గం వైయస్‌అర్ కాంగ్రెస్ పార్టీ ప్రొద్దు టూరు శాసనసభ అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి, కడప పార్లిమెంట్ అభ్యర్థి వైయస్ అవినాష్ రెడ్డికి మద్దతుగా స్థానిక వస్త్ర భారతి క్లాత్ మార్కెట్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచార కార్య క్రమం లో భాగంగా వ్యాపారస్తులను కలిసి జగనన్న అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. ప్రొద్దుటూరులో రాచమల్లు చేసిన అభివృద్ధిని, వ్యక్తిగతంగా పేద ప్రజలకు రాచమల్లు సహాయపడిన విధానాన్ని వివరిస్తూ ప్రతి ఒక్క ఓటరుని మీ అమూల్యమైన రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో గెలిపించ వలసిందిగా కోరారు. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి లక్కిరెడ్డి పవన్ రెడ్డి, కౌన్సిలర్ పిట్టా బాలాజీ, నాటక కళామండలి డైరెక్టర్ బండారు సూర్య నారాయణ, వైయస్‌ఆర్సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వానికి అండగా నిలబడండి



అట్లూరు, మేజర్ న్యూస్ : త్వరలో రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు జరగ౯నున్న నేపథ్యం లో అట్లూరు మండల పరిధిలోని రెడ్డిపల్లి, అట్లూరు, క్రాస్ రోడ్ లో ఉన్నటువంటి కాలనీలలో శుక్రవారం అట్లూరు వైసిపి మండల అధ్యక్షుడు ముడమాల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి కడప పార్లమెంట్ వైసీపీ ఎంపీ అభ్యర్థి వైయస్ అవినాష్ రెడ్డి బద్వేల్ నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి డాక్టర్ సుధ ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, బద్వేల్ వైసీపీ యువ నాయకుడు ఆదిత్య రెడ్డి లకు బ్యాండు పూలమాలలతో భారీ ఎత్తున ఘన స్వాగతం పలికారు అనంతరం గడప గడపకు తిరిగి కరపత్రాలను పంచుతూ మహిళలు, విద్యార్థులు రైతులు తో మాట్లాడుతూ ఉన్న సందర్భంలో వారు ఏ విధంగా అయితే జగ నన్న ప్రభుత్వంలో లబ్ధి పొందారో వారి ఆనందాన్ని మాటల్లో వారికి తెలియజేశారు. గోవిందరెడ్డి మాట్లాడుతూ అట్లూరు మండలంలో వైసిపికి అత్యధిక మెజార్టీతో ప్రతి ఎలక్షన్లో ఇస్తున్నారని దాని పరంపర కొనసాగించి భారీ మెజార్టీ ఇవ్వాలని ప్రజలకు తెలియజేశారు బద్వేల్ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి డాక్టర్ సుధాను కడప వైసిపి ఎంపీ అభ్యర్థిగా వైఎస్ అవినాష్ రెడ్డిని గెలిపించాలని ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు కార్యక్రమంలో రాష్ట్ర మినరల్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలముని రెడ్డి, జిల్లా పశుగణాబివృద్ధి చైర్మన్ మాధవరెడ్డి రాష్ట్ర ఫారెస్ట్ డైరెక్టర్ మల్లికార్జునరెడ్డి, వైసిపి జిల్లా కార్యదర్శి అందూరి రామ కృష్ణారెడ్డి జెసిఎస్ కన్వీనర్ మల్లికార్జునరెడ్డి సిద్ధవటం పెంచల్ రెడ్డి, పొన్న వోలు బ్రహ్మానంద రెడ్డి వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఏపీ అభివృద్ధిలో మోడీ ప్రభుత్వానిది ప్రత్యేక ముద్ర

## బీజేపీ రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి వెల్లడి



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వానిది ప్రత్యేక ముద్ర అని, వైకాపా పాలనతో రాష్ట్ర ప్రజలకు ఒరిగింది శూన్యమని మాజీ ముఖ్యమంత్రి, రాజంపేట పార్లమెంట్ బిజెపి అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సిటిఎం పంచా యతీలో ఏర్పాటు చేసిన సమావేశంలో మదనపల్లి నియోజకవర్గం ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజహాన్ బాషాతో కలిపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి కుటుం బం పెత్తనం చెలాయిస్తోందన్నారు. స్వార్థ రాజకీయాలకు పెట్టింది పేరు మంత్రి పెద్దిరెడ్డి అని విమర్శించారు. తాను ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాల అభివృద్ధికి ఎంతో చేశానన్నారు. కేంద్రం నిధులతో రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటాలు చేస్తుందని,సొమ్ము ఒకరిది సోకు ఒకరిది అనే చందంగా ఏపీ ప్రభుత్వం తీరు ఉందన్నారు. ఏపీ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే ఉమ్మడి పార్టీల అభ్యర్థులను గెలిపించా లన్నారు. షాజహాన్ బాషా మాట్లాడుతూ ఒక్క అవకాశం పేరుతో అధికారం లోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారు. మద్యం ధరలు, ఇసుక ధరలు, విద్యుత్ ఛార్జీలు, బస్సు చార్జీలు అమాంతం పెంచేసి సామాన్యుల నడ్డి విరిచారన్నారు. మరోసారి వారికి అవకాశం ఇస్తే మన భూము లు కోల్పోయే పరిస్థితి ప్రమాదం ఉందన్నారు. వీటిని దృష్టిలో ఉంచు కొని ఓటు తో వైకాపాకు బుద్ధి చెప్పాలని, కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాటకొండ బాబు రెడ్డి చంద్రమౌళి,శ్రీరామ రామాంజులు శ్రీరామ్ చినబాబు, మాజీ సర్పంచులు డాఖా రాజు, రెడ్డి, రాంప్రసాద్, పొరపట్ల ప్రభాకర్ రెడ్డి, ఆకుల క్రిష్ణమూర్తి, ఎల్లంపల్లి ప్రశాంత్, ఓసూరి కిరణ్ కుమార్, భగవాన్, బర్నేపల్లి రవికుమార్, పచ్చిపాల వసంతకుమార్, భువనేశ్వరి సత్య, శ్రీకాంత్, చల్లా నరసింహులు, చల్లా శ్రీనివాసులు పాల్గొన్నారు.

# జనరంజకమైన పాలన జగనన్నతోనే సాధ్యం

## - 30వ వార్డు కౌన్సిలర్ సరితా బాలగంగాధర్ రెడ్డి



మదనపల్లె,మేజర్ న్యూస్ : జనరంజకమైన పాలన జగనన్నతోనే సాధ్య మని 30వ వార్డు కౌన్సిలర్ సరితా బాలగంగాధర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వార్డులో రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,మదనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి,మాజీ కౌన్సిలర్ వెంకట్రమణా రెడ్డి, రూప, అనిల్‌కుమార్ రెడ్డి, శ్యామ్‌కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవరత్నాలు అనే సంక్షేమ పథకాలు అమలు చేసి నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపారని కొని యాడారు. అతి తక్కువ కాలంలోనే ప్రజల అభిమానాన్ని సీఎం జగన్మోహన్ రెడ్డి చురగొన్నారన్నారు. తన తండ్రి స్వర్గీయ వై.యస్.రాజశేఖర్ రెడ్డి నుండి రాజకీయ వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని పాలనలో సరికొత్త ఒరవడిని సృష్టించారన్నారు. సంక్షేమ పథకాలు మళ్లీ యధావిధిగా కొనసాగాలంటే వైఎస్ ఆర్సిపిని ఆదరించా లన్నారు. ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, మదనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మదులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# చంద్రబాబుతోనే అభివృద్ధి



నిమ్మనపల్లె మేజర్ న్యూస్ : చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం, మదనపల్లి నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ భాషను గెలిపించుకుందామని నిమ్మనపల్లి మండలం, తవలం, ముష్టూరు పంచాయతీ లలో తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థుల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ కోరారు. వెంకటేష్ మాట్లాడుతూ... జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత అన్ని వ్యవస్థలను నాశనం చేశాడని పంచాయతీలకు కేంద్రం ప్రభుత్వంఇవ్వాల్సిన 15 ఆర్థిక సంఘం నిధులు రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించి 12 వేల కోట్ల రూపాయలను సర్పంచ్లకు తెలియకుండా దొంగలించిందని పంచాయతీలలో సర్పంచులు వీధిలైట్లు రిపేర్ చేయడంలో గాని త్రాగునీటి వసతి కల్పించ డంలో విఫలం చెందుతున్నారని తెలిపారు అభివృద్ధిని ఏమాత్రం పట్టించు కునే జగన్మోహన్ రెడ్డి రాజంపేట వద్ద అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోతే దానిని ఇంతవరకు నిర్మించలేదని రైతుల పట్ల కపట ప్రేమ ప్రదర్శిస్తున్నాడని తెలిపారు కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు రాజన్న సర్పంచ్ రెడ్డప్ప మాజీ సర్పంచులు రమణ రఫీ జగదీష్ మాజీ ఎంపీటీసీ రెడ్డన్న ఎల్లారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీరాములు చంద్ర సింగ్ శ్రీపతి మాస రామకృష్ణ పెద్ద ఎత్తున తెలుగుదేశం జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు

## పుట్టాను గెలిపిద్దాం అభివృద్ధిని సాధిస్తాం



మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు టిడిపి అసెంబ్లీ అభ్యర్థిగా నిలబడిన పుట్టా సుధాకర్ యాదవ్‌ను గెలిపిద్దాం అభివృద్ధిని సాధిస్తామని తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు. శుక్రవారం మైదుకూరు మున్సిపాల్టిలోని 14వ వార్డులో ఎన్నికల ప్రచారం కొనసాగించారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే 6 సూత్రాలను అమలు చేస్తామని ప్రచారం చేస్తూ ప్రజలు సైకిల్ గుర్తుపై ఓటువేసి భారి మెజార్టీలో పుట్టా సుధాకర్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. గతంలో పార్టీ ఓడిపోయినా అభివృద్ధికి నావంతు సహాయ సహకాలు అందిస్తూ నిత్యం ప్రజల్లో ఉండి కష్ట సఖాలలో పాలు పంచుకున్నానన్నారు. నియంతృత్య పరిపాలనను అంతమొందించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దాసరి బాబు, మాజీ మండలాధ్యక్షుడు ధనపాల జగన్, పాలమాబు, రాకెట్ రఫి, బి.పి. సుధాకర్ రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎం, ఎంపిలకు భారీ మెజార్టీ అందించండి

**ముమ్మరంగా కొనసాగుతున్న ఎన్నికల ప్రచారం**



వేంపల్లె మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సిఎం వైఎస్ జగన్, కడప ఎంపీ వైఎస్ అవినాష్ లకు భారీ మెజార్టీ అందించాలని వైఎస్సార్‌సీపీ నేతలు యువరాజ్ రెడ్డి, ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి, రవికుమార్ రెడ్డి ప్రజలను అభ్యర్థించారు. శుక్రవారం మండలంలోని బక్కన్నగారిపల్లి గ్రామంలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజల వద్దకు వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి కరపత్రాలు అందించి అవగాహన కల్పించారు. ఐదేళ్ల కాలంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి హామీని నెరవేర్చడమే కాకుండా చెప్పని అనేక హామీలను అమలు చేసినట్లు వెల్లడించారు. ఈ సారి మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వస్తే మరింత అభివృద్ధి, సంక్షేమానికి అడుగులు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు, ఎంపిపి ఎన్.లక్ష్మిగాయిత్రీ, సర్పంచ్ మల్లయ్య, ఎంపిటిసి వరాలమ్మ, నాయకులు తుషార్ నాగిరెడ్డి, నాగసుబ్బారెడ్డి, బయన్న, శ్రీరాములునాయక్, శ్రీనునాయక్, మహేష్, రామాంజనేయులు, నారాయణ, చౌడయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాబోయేది కూటమి ప్రభుత్వమే

**మొదటి పేజీ తరువాయి**

ఎన్డీఏ కూటమి అభ్యర్థి టిడిపి నాయకులు నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, టిడిపి పట్టణ అధ్యక్షులు జెబీవుల్లా శుక్రవారం టిడిపి కార్యాలయంప్రారంభించడం సంతోషించదగ్గ విషయమని, జెబీవుల్లా తన నాయకత్వాన్ని బలపరుస్తూ ముందుకు వచ్చిన సందర్భంగా ఆయనకు ఆయన కుటుంబ సభ్యులకు సాదర స్వాగతం పలుకుతూ, జెబీవుల్లా తిరిగి టిడిపి లాభపడుతుందని అన్నారు. కార్యక్రమంలో నంద్యాల రాఘవరెడ్డి, కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, బిసి నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్,యువనాయకులు నంద్యాల కొండారెడ్డి, కౌన్సిలర్‌వంగనూరు మురళీధర్ రెడ్డి, పలువురు టిడిపి, యువత, తదితరులు పాల్గొన్నారు.

## పుత్తా చైతన్య రెడ్డిని గెలిపించండి



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : కమలాపురం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పుత్త చైతన్య రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన తల్లి సరళమ్మ, భార్య శ్రీ చైతన్య ఓటర్లను అభ్యర్థించారు. శనివారం గొందిపల్లె, బాలయ్యగారి పల్లె, నల్లయ్యగారి పల్లి గ్రామాల్లో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టబోయే సూపర్ సిక్స్ పథకాలను ఓటర్లకు వివరిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఎస్వీ గంగ రెడ్డి, కిషోర్ రెడ్డి, అన్నమయ్య, తుమ్మలూరు ఈశ్వర్ రెడ్డి, సూర్య ప్రతాప్ రెడ్డి, అంబరీష్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, వరదారెడ్డి, సాంబశివరెడ్డి, రామ్మోహన్‌లు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీని ఆదరించండి

**మొదటి పేజీ తరువాయి**

మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ మహిళలు కు అండగా వుంటుందని మహిళల కోసం తెలుగు దేశం, జనసేన, బీజేపీ కూటమి హామీలు ప్రకటించిందని మన ఆడపిల్లల రక్షణ మా బాధ్యత, అందుకే మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రవేశపెడుతున్నాం, ఆడపిల్లల ఆత్మ గౌరవం పెంచేలా, వారి సొంత అవసరాలు వారే తీర్చుకునేలా 18 ఏళ్ల నుంచి 60 ఏళ్ల మధ్య వయసున్న మహిళలకు నెలకు రూ.1500, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటె అంతమందికి ఏడాదికి ఒక్కొక్కరికి రూ.15,000 టిడిపి ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. మే 13 న జరిగే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ నారాయణస్వామి రెడ్డి, నియోజకవర్గం ప్రచార సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు, నియోజకవర్గం పోల్ కోఆర్డినేటర్ కుడుం శ్రీనివాసులు, రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి మొటుకు శివ, గ్రామ కమిటీ అధ్యక్షులు రెడ్డెప్ప, తెలుగుయువత మండల అధ్యక్షులు గట్టు అంజి, రాజంపేట పార్లమెంట్ తెలుగుయువత జనరల్ సెక్రటరీ అయూబ్ బాషా, తెలుగు యువత అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, ఆనందరెడ్డి, రాజన్న, రెడ్డెప్ప, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల స్క్రూటీని ప్రక్రియ పూర్తి

**రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, రంగస్వామి**



రాయచోటి, మేజర్‌న్యూస్: రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి అభ్యర్థుల నామినేషన్ల స్క్రూటినీ ప్రక్రియ పూర్తి పూర్తి చేయడం జరిగిందని రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, రంగస్వామి తెలిపారు. శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన అభ్యర్థుల నామినేషన్ల స్క్రూటినీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, రంగస్వామి మాట్లాడుతూ 128 - రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గం నామినేషన్‌ల స్క్రూటినీ ప్రక్రియ నందు నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు, వారి ధృవీకరించబడిన ఎన్నికల ఏజెంట్, అధీకృత ప్రతినిధి, ప్రతిపాదకులు పాల్గొన్నారన్నారు. అయితే మొత్తం నామినేషన్ అభ్యర్థులు 24 కాగ అందులో 18 క్వాలిఫై అయ్యాయని, 6 డిస్ క్వాలిఫై కావడం జరిగిందని రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రంగస్వామి తెలిపారు.

## రాజంపేట ప్రజాగళంకు స్పందన కరువైంది- ఆకేపాటి



రాజంపేట మేజర్ న్యూస్ : రాజంపేట ఎన్డీఏ కూటమి నిర్వహించిన ప్రజాగళంకు స్పందన కరువైందని రాజంపేట వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాధ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆకేపాటి భవన్‌లో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్యాము తెగిపోతే తిండి, నిద్ర లేకుండా పది రోజులపాటు ప్రజల సేవలో ఉన్న వ్యక్తిని నేనని, మొన్నటి వరకు మల్లికార్జున్ రెడ్డి పై నిప్పులు చెరిగి ఇప్పుడు నేను అభ్యర్థి కాబట్టి నాపై నిప్పులు కక్కుతున్నరన్నారు. డ్యామ్ చూడటానికి చంద్రబాబు నాయుడు ఏదో ఒక రోజు వచ్చారు కానీ, ఆ తరువాత వారి అభ్యర్థి కానీ ఎవరైనా కూడా ఒకటి, రెండు రోజులకు మించి పట్టించుకున్నారా అని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్, కిరణ్ కుమార్ రెడ్డి వచ్చినా 5 వేల మందికి మించి ప్రజలు రాలేదన్నారు. నా నామినేషన్ కు 20 వేల మందికి పైగా ప్రజలు వచ్చారని, మీ టీడీపీ అభ్యర్థి ప్రజల ఆదరణతో కూడా నామినేషన్ వేయలేకపోయాడన్నారు. కానీ బహిరంగ సభలో నన్ను ఎంపీ మిథున్ రెడ్డిని వారి తండ్రిగారు పెద్దిరెడ్డి పై ఆరోపణలు చేస్తున్నారని, పిఠాపురంలో పవన్ కళ్యాణ్ గెలవలేడని కుప్పంలో చంద్రబాబు నాయుడు ఓడిపోతాడనే అక్కస్సుతో మాపై ఆరోపణలు చేస్తున్నారని విమర్శలు గుప్పించారు. చంద్ర బాబు నాయుడు, పవన్ కళ్యాణ్ గాలి మాటలు మానాలి అని ప్రజలు వీరి మాటలు వినే స్థితిలో లేరు, నమ్మరని వ్యాక్యానించారు. మిథున్ రెడ్డి ఫ్యాక్షనిస్టు అనేది అవాస్తవం, ఆయన సౌమ్యుడు కనీసం ఎదుటి వ్యక్తిని అరె, తురె అని కూడా అనని వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది మిథున్ రెడ్డేనన్నారు. కుప్పంలో చంద్రబాబు నాయుడు ఓడిపో బోతున్నారని రాష్ట్రంలో వచ్చేది వైసిపి ప్రభుత్వమే అని జోష్యం చెప్పారు.

## నేత్రపర్వంగా చెన్నకేశవ స్వామి రథోత్సవం...!

**స్వామివారిని దర్శించుకున్న టిడిపి ఇన్‌చార్జి యువనేత రితేష్ రెడ్డి**



బద్వేలు మేజర్ న్యూస్: నియోజకవర్గము నుండి ధార్మిక ఉత్సవాలలో ప్రధానమైన చెన్నంపల్లె శ్రీ చెన్నకేశవస్వామి రథోత్సవం శుక్రవారం నేత్రపర్వంగా నిర్వహించారు.బద్వేలు తొట్టిగారిపల్లె నందిపల్లె బాలయపల్లె కోనసముద్రం తదితర గ్రామాల నుండి స్వామివారి భక్తులు ఈ ఉత్సవాలలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు మూడు రోజులపాటు జరిగే స్వామివారి ఉత్సవ వేడుకలలో రథోత్సవం ప్రధానమైనది మట్లి రాజుల కాలంలో మట్లి రాజైనటువంటి మట్లీ అనంతరాజ భూపాలుడు తల్లి అయిన చెన్నమ్మ పేరుతో నిర్మించబడ్డ ఈ గ్రామంలో ఆనాటి రాజులచే నిర్మించబడిన చెన్నకేశవ స్వామి ఆలయం బద్వేలు మైదుకూరు రహదారి ప్రక్కన నెలకొని ప్రధాన ధార్మిక క్షేత్రంగా నిలుస్తుంది వేసవికాలంలో వచ్చే లక్ష్మీ పాలెం తిరణాల చెన్నంపల్లె తిరుణాలలు పరిసర ప్రాంతాల భక్తులకు ప్రధానమైన ఉత్సవం స్వామివారిని అమ్మవారి ఉత్సవ విగ్రహాలను రథం ఉంచి పూలమాలలతో అలంకరించి ఘనంగా గ్రామోత్సవాన్ని నిర్వహించారు.గోవింద నామాలతో ఆద్యంతం నడిచిన ఈ ఉత్సవంలో పాల్గొన్న భక్తులకు త్రాగునీటి వసతి ప్రసాద వితరణ దేవాలయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. రథోత్సవంలో పాల్గొన్న యువనేత రితేష్ రెడ్డి ఆధ్యాత్మికంగా ప్రసిద్ధి పొందిన చెన్నంపల్లి దివంగత మంత్రి వీరారెడ్డి కాలంలో రాజకీయ కేంద్రంగా కూడా ఉండేది బద్వేలు రూరల్ ప్రాంతానికి చెందిన పలు గ్రామాలు టిడిపికి కంచుకోటగా ఉండేవి ఆ వారసత్వాన్ని కొనసాగిస్తూ రితేష్ రెడ్డి ఈ ఉత్సవాలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

# సుపరిపాలన జగన్‌తోనే సాధ్యం



లక్కిరెడ్డిపల్లి, మేజర్ న్యూస్ లక్కిరెడ్డిపల్లె టౌన్ లో స్థానిక ప్రజాప్రతినిదులతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న వైయస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్‌కుమార్ రెడ్డి ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగి పేద ప్రజలకు సంక్షేమాన్ని అందించాలంటే మళ్ళీ జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి సోదరుడు సుదీప్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజక వర్గం మరింత అభివృద్ధి చెందాలంటే శ్రీకాంత్ రెడ్డిని మరొక మారు ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన కోరారు. అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటిని జిల్లా కేంద్రంగా చేసి యి ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడిన ముఖ్యమంత్రి జగనన్నకు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డికి ఎంపీ మిథున్ రెడ్డి ని మరో సారీ కుల్పించుకోవాలన్నారు. ఇంటింటి ప్రచారం నిర్వహించి శుక్రవారం లక్కిరెడ్డిపల్లి టౌన్ పరిధిలోని వైయస్సార్ కాలనీ, నలంద నగర్, జిఎంఆర్ కాలనీ, పూసల కాలనీ, మిస్పా చర్చి, కోర్టు ఏరియా, గాండ్లపల్లె, రవీంద్రనగర్, దండె వండ్లపల్లెలలో నాయకులు సందర్భంగా వారికి గజమాలలు వేసి దుశ్యాలు వాళ్లతో సత్కరిం చి స్వాగతం పలికారు. అనంతరం మాజీ ఎంపీపీ ఉమా పతి రెడ్డి మాట్లాడుతూ కలిసికట్టుగా పనిచేసి పేదల పక్షాన నిలబడాలని, శ్రీకాంత్ రెడ్డిని మంచి మెజార్టీతో గెలిపించి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాలాడి ప్రభాకర్ రెడ్డి డిసిసిబి మాజీ డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోని ఏ రాష్ట్రం లోను లేవని,సంక్షేమాన్ని అందించాము మాకు ఓటు వేయండి అని నిర్భయంగా ప్రజలను ఓటు అడుగు తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మోహన్‌రెడ్డి మండల ఉపాధ్యక్షులు సిద్ధక చంద్రారెడ్డి మాజీ ఉపాధ్యక్షుడు వి వెంకట రమణ అప్షన్ సయ్యద్ అమీర్ మాజీ ఎంపీటీసీలు లక్ష్మి నారాయణ, జగన్మోహన్ రెడ్డి, శంకర్ నాయుడు, గంగమ్మ ఆలయ చైర్మన్ మురికి నాటి రెడ్డయ్య, మాజీ చైర్మన్ నర సింహ రెడ్డి, సర్పంచులు వెంకట నారాయణ రెడ్డి, సిద్ధక నాగిరెడ్డి, కేశవయ్య, జనార్దన్ రెడ్డి, గడ్డం కళ్యాణి ప్రభాకర్ రెడ్డి, రమణయ్య,, రెడ్డయ్య,, మాజీ ఎంపీటీసీలు రాజేంద్రనాథ్‌రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి,శివారెడ్డి, ఉపసర్పంచ్ సంజీవ రెడ్డి,రాజబాబు, వైయస్సార్సీపి యువజన నాయకులు అంబాబత్తిన రమేష్, మాజీ సర్పంచ్ సుబ్బ రాజు, దూరగ్గయ్య, వైఎస్ఆర్సీపీ నాయకులు ధప్పేపల్లె శిద్దారెడ్డి, కలాడి వినయ్ కుమార్ రెడ్డి, వార్డు మెంబర్‌లు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అవినీతి పాలనను అంతం చేద్దాం

## మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



బద్వేలు రూరల్ మేజర్ న్యూస్:అక్రమంగా పూకబ్జాలు ప్రశ్నించిన వారిపై కేసులు రాజకీయంగా అడ్డువస్తే హత్యలు అన్న చందంగా సాగుతున్న వైసిపి పాలనకు అడ్డుకట్ట వేసేందుకు ప్రజలు రాజకీయ పార్టీలు సమిష్టిగా కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ అన్నారు. శుక్రవారం బద్వేలు రూరల్ మండలంలోని కోన సముద్రం జోగిరెడ్డిగారిపల్లె తదితర గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధిని అటకెక్కించి సంక్షేమనే తాయిలాలతో ప్రజలను మభ్యపెట్టి మళ్లీ ముఖ్యమంత్రిగా గద్దెనెక్కాలని అత్యాశతో ముందుకు సాగుతున్న జగన్మోహన్ రెడ్డికి రానున్న ఎన్నికలలో ఓటమి ప్రణాళిక బద్ధంగా బిజెపి టిడిపి జనసేన కూటమిగా ఏర్పడి సమర్ధవంతంగా ముందుకు సాగుతామని ఆమె తెలిపారు.సీనియర్ టిడిపి నాయకుడు జోగి రెడ్డిపల్లెగారి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ హత్య రాజకీయాలతో రాష్ట్రాన్ని మాదకద్రవ్యాలకు కేంద్రంగా మార్చిన వైసీపీ పాలన ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో చీకటి అధ్యాయమని ఈ పరిస్థితులను సమర్ధవంతంగా ఎదుర్కొని ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రిగా మళ్లీ రావాలని అందు కోసం ఓటర్లంతా కలసికట్టుగా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. టిడిపి రూరల్ అధ్యక్షుడు టీవీఎస్ రవి మాట్లాడుతూ వైసిపి పాలనలో పట్టణ అభివృద్ధి అటకెక్కిందని పెరిగిన ధరలు బస్సుచార్జీలు విద్యుత్ బిల్లులు పేద ప్రజలకు మరింత భారంగా పరిణమించాయని అభివృద్ధి సంక్షేమం రెండింటిని రాష్ట్ర ప్రజలకు అందించిన చంద్రబాబు పాలన మళ్లీ రావాలని ఆయన కోరారు.

### టిడిపిలో చేరిన 25 కుటుంబాలు

మాజీ ఎమ్మెల్యే విజయమ్మ డిపి సీనియర్ నాయకుడు జోగిరెడ్డిపల్లె రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో 25 కుటుంబాలకు చెందిన ప్రజలు వైసిపి నుండి టిడిపిలోకి చేరారు వీరందరికీ పార్టీలో తగిన ప్రాధాన్యత లభిస్తుందని పేర్కొంటూ టిడిపి కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వైసిపి పార్టీలో చేరికలు విజయాన్ని సులభతరం చేస్తాయి

## ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ వైసిపి పార్టీలో చేరికలు తమ విజయాన్ని మరింత సులభతరం చేస్తాయని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డు సంజీవ్ నగర్, స్వరాజ్ నగర్, కృపానగర్ నుండి పుల్లయ్య అతని అనుచర వర్గం, బంధు మిత్రులు, అనునయులు, దాదాపుగా వంద కుటుంబాలు టిడిపి ని వీడి వైఎస్ఆర్సిపి లో చేరారు. వారందరికీ పార్టీ కండువాలతో ఆయన పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ వార్డులో చూసినా యువత స్వచ్ఛందంగా జగనన్న సంక్షేమం, తాను చేసిన అభివృద్ధి చూసి పార్టీలోకి వస్తున్నారని వివరించారు. వీరంతా తమ విజయంలో కీలకమవుతారని



తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ గుర్రం లావణ్య, వైస్ చైర్మన్ బంగారు రెడ్డి, అటవీశాఖ డైరెక్టర్ సానపరెడ్డి ప్రతాప్ రెడ్డి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపండి

## టీడీపీ అభ్యర్థి వరదరాజుల రెడ్డి

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ మే నెలలో సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు వైసీపీ ప్రభుత్వన్ని సాగనంపాలని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మునిసిపాలిటీ పరిధిలోని 28వవార్డు రామేశ్వరం ప్రాంతాల నందు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గత 5 సంవత్సరాల వైసీపీ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి లేదన్నారు. రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టును అటకెక్కించారని విమర్శించారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన, ఉపాధి అవకాశాలు లేదన్నారు. కావున రాష్ట్రంలో అరాచక పాలనను తరిమికొట్టి సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్లు ఆసం రఘురామిరెడ్డి, వియస్ ముక్తియార్, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రా రెడ్డి, కౌన్సిలర్ వంగనూరు మురళిధర్‌రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు ఇవీ సుధాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు తలారి పుల్లయ్య, వద్దిబాలుడు సీతారామిరెడ్డి, అమిర్, నాయకులు



పగిడాల దస్తగిరి, స్థానిక నాయకులు పల్లేటి చంద్రశేఖర్ రెడ్డి జగన్ మోహనరెడ్డి బాబుల్ రెడ్డి బద్వేలి ప్రభాకర్ రెడ్డి రెడ్డయ్య రెడ్డి రంగడు శ్రీధర్ వినోద్ బాబురెడ్డి నరేంద్రరెడ్డి తమటం శ్రీనివాసులరెడ్డి నాగేశ్వరరెడ్డి జయరామిరెడ్డి జనసేన నాయకులు సుంకర మురళి బిజెపి నాయకులు కోనేటి కృష్ణప్రదీప్ రాఘవేంద్రరెడ్డి మహిళా నాయకురాలు భోగాశివకల్యాణి పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల రథసారథి జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించండి

## మునిసిపల్ చైర్ పర్సన్ వి.మానూజా రెడ్డి



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణం 26వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా కిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో పండుగ వాతావరణంలో సార్వత్రిక ఎన్నికల ప్రచారం కొనసాగింది. శుక్రవారం సాయంత్రం జరిగిన ఎన్నికల ప్రచారానికి మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్ కుమార్ రెడ్డి, ఏపీ ఎండీసీ చైర్‌పర్సన్ షమీమ్ అస్లాం,జెడ్పీటీసీ ఉదయ్ కుమార్, ఎమ్మెల్యే అభ్యర్థి సతిమణి తస్నీమ్ మార్కెట్ యార్డ్ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి, తట్టివారిపల్లె సర్పంచ్ సిద్ధల దీపావేమారెడ్డి, అనిల్‌కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు గిరిజా, ముబీనా, ఎస్.వి.రమణ, ఈశ్వర్ నాయక్, శ్రీనివాసులు, రాజేష్, వైకాపా నాయకులు సాయి శేఖర్ రెడ్డి, నర్రీ బాబాయ్, బాలగంగాధర్‌రెడ్డి, లారా, ప్రతాప్ రెడ్డి,కులదీప్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ వార్డును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పార్టీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి వైఎస్ఆర్సిపి అభివృద్ధి చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంచి పెడుతూ వచ్చే నెలలో జరిగే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని గెలిపించుకునేలా ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అండగా నిలిచి ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజల అవసరాలు, సమస్యలపై సంపూర్ణ అవగాహన కలిగిన నిస్సార్ అహమ్మద్ ను ఎమ్మెల్యే గాను,రాజంపేట పార్లమెంట్ అభివృద్ధికి బాటలు వేసిన పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని గెలిపించుకుంటే మదనపల్లి పట్టణంతోపాటు నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. గత ఐదేళ్ల కాలంలో ప్రతి గృహానికి లబ్ధి చేకూర్చిన ఘనత జగనన్న ప్రభుత్వానికే దక్కిందన్నారు. కావున మరో ఐదేళ్ళు ప్రజలకు సుపరిపాలన అందించేందుకు వైఎస్ఆర్సిపి ఎంపీ ఎమ్మెల్యేలను ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించి చట్ట సభలు పంపాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం లో వైఎస్ ఆర్సిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# కూటమిల కథ కంచికే

## ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల

రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రాష్ట్రంలో బిజెపి టిడిపి జనసేన కూటముల కథ కుదేలేనని రాజంపేట పార్లమెంటు అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, రైల్వేకోడూరు ఎమ్మెల్యే అభ్యర్థి కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం పాత బజారులోని గంగమ్మ దేవాలయం నందు పూజా కార్యక్రమాలను ప్రారంభించి ఉపసర్పంచ్ తోట శివసాయి ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి వైసీపీకి చెందిన అతిరథ మహారథులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ కూటముల కథ కంచికేనని వారివల్ల ఎటువంటి ప్రజలకు మేలు జరగదని వారు అన్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలలో నుండి ఎదిగిన నాయకులని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు చేరిన సందర్భంలో ప్రతి ఓటు వైసీపీకి వస్తుందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యంగా అభివృద్ధిని సంక్షేమాన్ని రెండు కన్నులగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని ఆయన అన్నారు. రైల్వే కోడూరు నియోజకవర్గంలో అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలు చూపిస్తున్న ఆదరణ మరువరానిదని అన్నారు. ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి కాలం చెల్లదని కేవలం మాయ మాటలతో ఓట్లు అడగాలని దురుద్దేశంతో కూటమి పని



చేస్తున్నదని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు కు ఇదే చివరి ఎన్నికలని బిజెపికి ఓటు వేసే స్థితిలో రాష్ట్ర ప్రజలు లేరని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో వైసీపీకి తిరుగు లేదని ఏ ప్రాంతానికి వెళ్లిన వైసీపీకి ప్రజా ఆదరణ లభిస్తున్నదని ఆయన అన్నారు. అనంతరం జనసేనకు చెందిన కుప్పాల జ్యోతి మరికొందరు ఎంపీ సమక్షంలో వైసీపీ కండువాలతో పార్టీలో చేరారు. కార్యక్రమంలో పంజం సుకుమార్ రెడ్డి, రామిరెడ్డి ధ్వజా రెడ్డి, ఉప సర్పంచ్ తోట శివసాయి, సర్పంచులు ఆనాల చంగల్‌రెడ్డి, గోపి, దొమ్మ రాజు సుబ్రహ్మణ్యం రాజు, దార్ల చంద్రశేఖర్, యజ్ఞం చంద్ర శేఖర్, భుజంగేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ పోకలసుబ్బరాయుడు, పోకల యోగానంద్, సిడి నాగేంద్ర, మైనార్టీ నాయకులు కోడూరు మస్తాన్, షఫీ, ముజీబ్, అన్వర్ భాష, కరిముల్లా, మహేశ్వర్ రెడ్డి, కొప్పుల శంకరయ్య, జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ, మహమ్మద్, నాగరాజా, ఆర్యవైశ్య నాయకులు గునిశెట్టి రమేష్, మేడ వెంకటసుబ్బయ్య, పవన్, మల్లింకుండు నవీన్.

## తెలంగాణ ప్రజలను మోసం చేసిన షర్మిలను చిత్తుగా ఓడించాలి

### వైఎస్సార్ టిపి నాయకులు



కడప అర్బన్ మేజర్‌న్యూస్: తెలంగాణా ప్రజలను మోసం చేసిన మురుసుపల్లె షర్మిల కడప పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తోందని మమ్మల్ని మోసం చేసినట్లే కడప ప్రజలను కూడా మోసం చేస్తుందని వైఎస్సార్ టిపి నాయకులు బానోతు రాజ్ కుమార్, డేవిడ్ శాంతరాజ్, సురేష్ రెడ్డిలు అన్నారు శుక్రవారం నగరంలోని వైఎస్సార్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు తెలంగాణా లో రాజన్న రాజ్యం తెస్తానని పార్టీ స్థాపించి తెలంగాణా ప్రజలనే కాకుండా ఆ పార్టీ నాయకులైన తమ ను మోసం చేసి నట్టేట ముంచిన షర్మిలకు రాజకీయ భవిష్యత్తు లేకుండా చేస్తామని హెచ్చరించారు. కేవలం వైఎస్ఆర్ పేరు చెప్పి మెట్టినింట అడుగు పెట్టిన షర్మిల ఇప్పుడు పుట్టినిల్లు అయిన ఆంధ్ర ప్రదేశ్ ప్రజలను మోసం చేయడానికి ఇక్కడ అడుగు పెట్టి వైఎస్ కుటుంబం పరువును బద్నాం చేస్తోందని దుయ్యబట్టారు కేవలం వైఎస్సార్ అభిమానులుగా, జగనన్న తమ్ముళ్ళు గా తాము షర్మిలను గౌరవించామని చెప్పారు అయితే ఇప్పుడు ఊసరవెల్లి కంటే దారుణంగా రంగులు మారుస్తూ వైఎస్సార్ శత్రువులతో చేతులు కలిపి సొంత అన్న ఏపి సిఎం వైఎస్ జగన్ పైనే ఆరోపణలు చేయడం శోచనీయమన్నారు షర్మిలను నమ్ముకొని పార్టీ కోసం ఆస్తులు సైతం అమ్ముకొని ఇటు రాజకీయంగా,అటు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయామని మండి పడ్డారు. ఇన్నాళ్లు వైఎస్సార్ కుటుంబంపై ఉన్న గౌరవంతో ఆమెను తాము పల్లెత్తు మాట కూడా అనలేదని చెప్పారు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడుతూ వైఎస్ కుటుంబ శత్రువులతో స్నేహం చేస్తున్నం దున తాము విమర్శించాల్సి వస్తోంది ఆవేదన వ్యక్తంచేశారు ఈ సమావేశంలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ యూత్ కో ఆర్డినేటర్లు, నియోజకవర్గ నాయకులు గౌస్ భాషా, రాజశేఖర్ రెడ్డి, డేనియల్,కర్ని గంగాధర్, ప్రభాకర్ రెడ్డి,రామూ నాయక్ రామానుజుల రెడ్డి రఘు, సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట




కడప కల్చరల్, మేజర్‌న్యూస్: నగర పరిధిలోని బిల్టప్ సమీపం లో గల గవర్న మెంటు హోమియోపతి కాలేజీ దగ్గర ఉన్న ఆచార్ల కాలనీలో 'బ్రహ్మ' నామ స్మరణ మార్మోగింది. ఇక్కడ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాన్ని నూత నంగా నిర్మించారు. మూడు రోజులుగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం శ్రీ గోవింద మాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి, మాతా ఈశ్వరీదేవి, సిద్ధయ్య స్వామి, మహాగణపతి, నవగ్రహా లతోపాటు ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం శాస్త్రోక్తంగా జరిపించారు. అనంతరం శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణోత్స వాన్ని కమనీయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలను బ్రహ్మంగారి మఠం మండలం కందిమల్లాయ పల్లెకు చెందిన శతాధిక ప్రతిష్టా చార్య గోవింద స్వామి ఆధ్వర్యంలో చేపట్టారు. ముఖ్య అతిథులుగా బ్రహ్మంగారిమఠం మం డలం కందిమ ల్లాయపల్లెలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం పూర్వపు మఠాధిపతి శ్రీ వీరబోగ వసంత వేంకటేశ్వర స్వామి జ్యేష్ట పుత్రుడు శ్రీ వెంకటాద్రిస్వామి, జగన్మాత శ్రీ ఈశ్వరీదే విమఠం మఠాధిపతి శ్రీ వీరశివ కుమా రస్వామి, రైల్వేకోడూరు మండలం వెంకటరెడ్డిపల్లె గ్రామానికి చెందిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆశ్రమ స్థాపకు డు శ్రీ శంకరానం దగిరిస్వామి, కడప అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి ఆర్.మాధవీరెడ్డి విచ్చేశారు. వారు స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బైరెడ్డి రామకృష్ణారెడ్డి, అగస్త్య శంకరాచారి, విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్ ఆచారి, ప్రధాన కార్య దర్శి నరసింహులు, కార్య నిర్వాహకులు, ఆచార్ల కాలనీ వాసులు పాల్గొన్నారు.

## వైభవంగా పోలేరమ్మ తిరుణాల



పెద్దమండ్యం, మేజర్‌న్యూస్ : పెద్దమండ్యం మండలంలోని కలిచెర్ల పంచాయతీలో, కుశావతీ నది తూర్పు తీరాన , ఇప్పవనములో వెలసిన శ్రీ పోలేరమ్మ జాతర గురువారము రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. రాత్రి సమయములో మిట్టవాండ్లపల్లి, కలిచెర్ల, తాటిమాకులపల్లి,ఎర్రగుట్టపల్లి నుండి అమ్మవారికి దీలు, బాణాలు మహిళలు తీసుకొని వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనతరం అమ్మవారికి మొక్కుబడులు ఉన్నవారు చాందిని బండ్లు ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో రంగు రంగుల బాణాసంచాలు ఏర్పాటు చేశారు.రాత్రి సమయములో మహాభారతం నాటకాలు ఏర్పాటు చేశారు.తిరుణాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్సై చెన్నకేశవ పర్యవేక్షణ నిర్వహించారు. తిరుణాల కు బెంగళూరు, మదనపల్లి, రాయచోటి, కదిరి తదితర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## అగ్ని ప్రమాద బాధితులకు తోటశివ సాయి ఆర్థిక సహాయం



రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ : రైల్వే కోడూరు మండలంలోని ధర్మపురం వద్ద గత రాత్రి రెండు గంటల సమయంలో పూరి గుడిసెలు దగ్ధమైన విషయం విధితమే, సమాచారం తెలుసుకున్న ఉపసర్పంచ్ తోట శివ సాయి హుటా హుటిన తన అనుచరులతో బయలుదేరి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులను పరామర్శించి వారికి అవసరమైన నిత్యవసర సరుకులను అందజేసినట్లు వారు తెలిపారు. ఎండాకాల సమయంలో గుడిసెలను దగ్ధం కావడం అత్యంత బాధాకరమైన విషయం అని పునరావాసం ఏర్పాటు చేసేందుకు ఎమ్మెల్యేతో చర్చించి న్యాయం చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివయ్య, రౌఫ్, బాధితులు పాల్గొన్నారు..

## జె బీఎన్ పి అభ్యర్థి నామినేషన్‌ను ఆమోదించిన రిటర్నింగ్ అధికారి



కడప సిటి మేజర్ న్యూస్: జై భారత్ నేషనల్ పార్టీ (జె బీఎన్ పి) అభ్యర్థిగా పులివెందుల నియోజకవర్గ అసెంబ్లీ స్థానాని గత రెండు రోజుల క్రితం తాను నామినేషన్ దాఖలు చేయ డం జరిగిందని, దాన్ని స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆమో దించినట్లు దాసరి రవిశంకర్ ఒక ప్రకటనలో సంతోషాన్ని వ్యక్తం చేశారు తన మీద నమ్మకంతో ఓటర్లు ఇచ్చిన ధైర్యంతో తమ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జేడీ లక్ష్మీనా రాయణ ఇచ్చిన స్ఫూర్తి తో తాను పులివెం దుల నియోజక వర్గ అసెంబ్లీ అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగిందని చెప్పారు. శుక్రవారం నామినేషన్లు స్క్రూటినీ చేసిన తర్వాత సంబంధిత రిటర్నిం గ్ అధికారి తన నామినే షన్ను ఆమోదించడం జరిగిందని రవిశంకర్ చెప్పారు. ఎమ్మెల్యే అభ్యర్థి గా తనకు బి ఫారం ఇచ్చి రాజకీయ అవకాశం కల్పించిన అధ్యక్షుడు జేడీ లక్ష్మీ నారాయణకు రవి శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

## వైకాపా నాయకుల ఎన్నికల ప్రచారం



రామసముద్రం మేజర్ న్యూస్: ఎన్నికల ప్రచారంలో రామసముద్రం పంచాయతీ గౌని వారి వీధి, బోయ వీధిలో గడపగడపకు జోరుగా ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపీపీ కుసుమకుమారి మాట్లాడుతూ జగనన్న చేసిన టువంటి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఈ ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్‌ని, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజలకు మేలు చేసిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించండి అని కోరారు. మండలకేంద్రంలో ఎన్నికలప్రచారం ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కుసుమ కుమారి, పాలబత్తుల సుబ్రహ్మ ణ్యం, మహబూబ్ బాషా, సచివాలయం కన్వీనర్ భాస్కర్, రహమతుల్లా, బాబా, మెకానిక్ వెంకటేష్, హరి, అంజమ్మ, మేస్త్రి శంకర, నాగేష్, సోమ శేఖర్, జబీ, హైదర్ వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఘనంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట



ఒంటిమిట్ట మేజర్‌న్యూస్:ఒంటిమిట్టమండలం కొనరాజుపల్లి పంచాయితీ గుంటిగారిపల్లి హరిజనవాడలో శుక్రవారం నూతన ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట గ్రామస్తులు నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తుల పిలుపు మేరకు ఎం. ఆర్. కే. ఆర్ ఎండీ మేడ. మధుసూదనరెడ్డి అగ్రామానికి రావడం జరి గింది. ఈసందర్బంగా ఆగ్రామ పురోహితుడు ఏలేశ్వరం చంద్రశేఖర్ శర్మ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఆయనకు పూలమాలతో స్వాగతం పలికారు. ఆం జనేయస్వామి విగ్రహాప్రతిష్టలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితుడు అయన గోత్ర నామాలతో అంజనేయస్వామికి ప్రత్యేకపూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించి పూలమాలతో సత్కరించి వేదాశీర్వచనం గావించారు. ప్రజలందరు అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వర్షాలు సకాలంలో కురిసి పాడిపంటలతో తులాతుగాలంటూ ఆంజనేయ స్వామిని మనస్ఫూర్తిగా ప్రార్థించాడు. ఈకార్యక్రమంలో ఆకేపాటి. వేణు గోపాలరెడ్డి,శివరామిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,రఘునాథ్ రెడ్డి, పాలగిరి. సుధాకర్ రెడ్డి,తదితర నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆకేపాటి అమర్నాథ్ రెడ్డికి టీవీ మెకానిక్ అసోసియేషన్ మద్దతు



రాజంపేట మేజర్‌న్యూస్ : రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డికి రాజంపేట టీ.వి మెకానిక్ అసోసియేషన్ తమ మద్దతు తెలిపారు. శుక్రవారం ఆకేపాటి భవన్‌లో రాజంపేట టీవీ మెకానిక్ అసోసి యేషన్ నాయకులు, సభ్యులు వైసిపి అభ్యర్థి అమర్నాథ్ రెడ్డిని కలిసి రాజా, శివ రెడ్డి, షా తదితరులు కలిసి తమ మద్దతు తెలియజేశారు.

## పాస్ పోర్ట్ పోయినది

గండికోట రత్నమ్మ W/O. వెంకటేష్ కు చెందిన P9293440 నెంబర్ గల పాస్ పోర్ట్ 11/04/ 2024 జిరాక్స్ నిమిత్తమై స్వగ్రా మమైన సంఘసముద్రం నుంచి బస్సులో ప్రయాణిస్తుండగా మార్గ మధ్యంలో ఎక్కడో పోయినది నా పాస్ పోర్ట్ ఎవరికైనా దొరికితే గండికోట రత్నమ్మ W/O. వెంకటేష్ సంఘ సముద్రం గ్రా॥ గోపవరం మండలం, వైయస్సార్ కడప జిల్లా అనే అడ్రసుకు తెలుపగలరు.

## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఎన్నికల పరిశీలకులు



తంబళ్లపల్లె , మేజర్‌న్యూస్ : తంబళ్లపల్లె నియోజకవర్గంలోని పోలింగ్ బూతులను రాజంపేట పార్లమెంట్ పరిధిలోని తంబళ్లపల్లె, మదనపల్లె, పీలేరు, పుంగనూరు నాలుగు నియోజకవర్గాల పరిశీలకురాలు కవిత మన్నికిరె శుక్రవారం తంబళ్లపల్లె మండలంలోని 49, 50, 51 పోలింగ్ బూతులను పరిశీలించారు. ఓటర్లకు గల సౌకర్యాలు తదితర అంశాలపై సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు. తౌలిత ఎన్నికల కార్యాలయంలో నామినేషన్ల ప్రక్రియ పై రిటర్నింగ్ అధికారి రాఘవేంద్ర ను అడిగి తెలుసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి సమస్యలు ఎదురైనా(8977949222) తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఆయన వెంట తహసిల్దార్ బ్రహ్మయ్య, ఎన్నికల అధికారులు, ములకలచెరువు సర్కిల్ ఇన్స్పెక్టర్ తమ్మిశెట్టి మధు, ఎస్సై శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మిట్స్ కళాశాలలో ఘనంగా
# అశ్వ 2కె24 కార్యక్రమం

### విద్యార్థులను ఉర్రూతలూగించిన హీరో నిఖిల్ సిద్ధార్థ్
### అబ్బురపరిచిన సాంస్కృతిక,నృత్య ప్రదర్శనలు



కురబలకోట, మేజర్‌న్యూస్ : అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు అశ్వ 2కె24 – జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ స్పోర్ట్స్ ఫెస్ట్ ను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు.ముందుగా కార్యక్రమాన్ని కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినిమా హీరో నిఖిల్ సిదార్థ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని,మనకు ఉన్న ఆయుధం అదేనని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు ఓటు వేసి మంచి సమాజం కోసం పాటుపడదామన్నారు.దేశ భవిష్యతు మనలాంటి యువత చేతిలోనే ఉంటుందని ఆయన అన్నారు.యువత అనుకుంటే ఏదైనా సాధిం చవచ్చని,తన సినీ కెరీరులో అనుభవించిన ఒడిదుడుకులను విద్యార్థులకు వివ రిస్తూ ,ప్రతి ఒక్కరికి ఓపికా, సహనం చాలా అవసరమన్నారు. విద్యార్థులకు అపారమైన అవకాశాలు ఉన్నాయనిపైకి రావడమే లక్ష్యంగా విద్యార్థులు ముం దుకు సాగాలని, భవిష్యత్తును తీర్చిదిద్దుకోడానికి అధ్యయనం, అబ్యాసం, శిక్షణ, పరిశోధన ప్రత్యేక నైపుణ్యాలు అవసరమన్నారు.విద్యార్థులు తమ లక్షాలను సాధించడానికి ప్రయత్నాల్లో కొన్ని ఒడిదుడుకులు ఎదురైనా చివ రిగా లక్ష్యం సాధించాలని ఆయన అన్నారు.విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు, నృత్యంతో విద్యార్థులను అలరించారు. ప్రతి ఒక్కరికి విద్యార్థి దశ ఎంతో ముఖ్యమని,ఈ విద్యార్థి దశను మనం ఆస్వాదించాలని, మనకు మళ్లా కావాలన్నా రానిది విద్యార్థి దశ అని అన్నారు.కావున ఆనం దంగా విద్యార్థి దశను ఎంజాయ్ చేయండని విద్యార్థులతో అన్నారు. మిమిక్రీ ఆర్టిస్ట్ ఆర్.జె.సూర్య విద్యార్థులను తమ మిమిక్రీతో అలరించారు.కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ ఎన్.విజయభాస్కర్ చౌదరి మాట్లాడుతూ తమ విద్యార్థులు ఎంతో మంది దేశ విదేశాల్లో ఉన్నత స్థానాలలో ఉన్నారని, విద్యార్థులకు అపారమైన ఉపాధి,ఉద్యోగ అవకాశాలు పారిశ్రామిక రంగాల్లో ఉన్నాయని సకాలంలో వాటిని ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు.ప్రతి విద్యార్థి తమ నూతన ఆలోచనలతో ఉద్యోగం చేసే స్థాయి నుండి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదిగారన్నారు.విద్యార్థులు టెక్నాలజీ రంగంలో నైపుణ్యాలను పెంచుకోవాలని, ప్రపంచంలో ఈస్థాయిలోనైనా,ఎక్కడైనా రాణించవచ్చన్నారు. క్రమ శిక్షణ కలిగిన వారు ఆశించిన లక్ష్యాన్ని చేరుకుంటారన్నారని ఆయన అన్నారు. తమ సమయాన్ని నిఖిల్ సిదార్థ్ తమ కళాశాల విద్యార్థులతో పంచుకోవడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నాదెళ్ల ద్వారకనాథ్ ప్రెసిడెంట్ ఆర్ ఆర్ ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, కన్వీనర్ డాక్టర్ కమల్ బాషా తదితరులు పాల్గొన్నారు.విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక,డ్యాన్స్ మరియు ఇతర కార్యక్రమాలు శ్రోతలను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## మీ ఊరి భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది ఎస్ఐ నాగ మురళి



కలసపాడు. మేజర్‌న్యూస్ : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మీ ఊరి భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని కలసపాడు ఎస్ఐ నాగ మురళి తెలిపారు శుక్రవారం గ్రామదర్శిని కార్యక్రమంలో భాగంగా చెన్నారెడ్డిపల్లి ఆర్.సి.యం స్కూల్లో చెన్నారెడ్డి పల్లె ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే ఎలక్షన్లలో చాలా జాగ్రత్తగా ఉండాలని కొత్త వారి ఎవరైనా వస్తే సమాచారం ఇవ్వాలని మధ్యము డబ్బుకు బానిస కాకూడదని ఎవరు ఓటరు వారు వినియోగించుకోవాలని నిర్భయంగా ఓటు వేసుకోవాలని తెలిపారు నలుగురు కలిసి గుమికూడి మాట మాటకు పెరిగి ఘర్షణలకు పాల్పడితే బైండోవర్ కేసులు పెడతామని హెచ్చరించారు. పెళ్లిళ్లకు ఫంక్షన్లకు ఇతర ఇతర కార్యక్రమాలకు స్థానిక ఎమ్మార్వో పర్మిషన్ తప్పనిసరిగా ఉండాలని లేనిపక్షంలో ఇబ్బంది పడతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ లో సుదర్శన్ శ్రీనివాసనాయుడు. భాస్కర్. పెండ్లి మరి మాజీ సర్పంచ్ గుడిమే జయన్న. రామ సుబ్బారెడ్డి. కొండా భాస్కర్ రెడ్డి. ముత్తుముల సుబ్బారెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వేసవిలో పాఠశాలలు నిర్వహిస్తే కఠిన చర్యలు

### జిల్లా విద్యాశాఖాధికారి శివప్రకాష్ రెడ్డి



రాయచోటి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లాలోని అన్ని ప్రైవేట్ స్కూళ్ళ యాజమాన్యం ఈనెల 24 నుంచి జూన్ 11 వరకు పాఠశాలలకు వేసవికాలం సెలవులుగా ప్రకటించడమైనదని జిల్లా విద్యాశాఖ అధికారి పేర్కొన్నారు. కాని కొన్ని ప్రైవేటు పాఠశాలల యాజ మాన్యాలు నిబంధనలు ఉల్లంఘించి పాఠశాలలు యధావిధిగా నిర్వహిస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయన్నారు. అంతేకాకుండా పాఠశాలలోని ఉపాధ్యాయులను ప్రచారాలను ఉపయోగించుకుంటున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, ఇది చట్టరీత్యానేరం కాబట్టి అన్నమయ్య జిల్లాలోని అన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు తమ పాఠశాలలను వేసవిలో మూసివేయాలన్నారు. పాఠశాలలో పనిచేయుచున్న బోధన, బోధ నేతర సిబ్బందిని స్కూల్ ప్రచారాలకు ఉపయోగించుకోరాదని తెలిపారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన పాఠశాలల యాజమాన్యాలకు క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలోని ఉప విద్యశాఖ అధికారులు, మండల విద్యాశాఖాధికారులు తమ పరిధిలో ఉండే పాఠశాలల యాజమాన్యాలకు పై నిబంధనలు ఖశ్చతంగా పాటించే విధంగా తగు సూచనలు ఇవ్వాలని సూచించారు.

## భుత్వ బాలుర వసతి గృహం పరిశీలన



కడప, మేజర్‌న్యూస్ : కడప నగరంలో ఉన్న ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని సెక్రటరీ–కం–సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా ధికార సంస్థ ఎస్.బాబా ఫక్రుద్దీన్ శుక్రవారం పరిశీలించారు. పిల్లలు ఏ తరగతులను అభ్యసిస్తున్నారు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకంను వివరించారు, విద్య విలువైనది క్రమశిక్షణతో అభ్యసించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి, పిల్లల విద్యా ఆరోగ్య విషయాల పట్ల తగు జాగ్రత్తలు వహించాలని అధికారులను ఆదేశించారు. విద్య విలువైనది క్రమశిక్షణతో అభ్యసించాలి. ఏవైనా సమస్యలుంటే కడప జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ దృష్టికి తీసుకొని రావచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర వసతి గృహము సూపరింటెండెంట్, డిస్టిక్ ప్రొహిబిషన్ ఆఫీసర్, ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు.

## మీ స్వార్థం మీరు చూసుకుని జగన్ ను ఒంటరివాడ్ని చేశారు

### వివేకా భార్య సౌభాగ్యమ్మకు లేఖరాసిన వైయస్ భాస్కర్ రెడ్డి భార్య లక్ష్మి



పులివెందుల టౌన్, మేజర్‌న్యూస్: వివేకా భార్య సౌభాగ్యమ్మ సీఎం జగన్ కు లేఖ రాయడం తెలిసిందే. మన కుటుంబంలోని వారే వివేకా హత్యకు కారణం కావడం తనను తీవ్ర మనోవేదనకు గురిచేస్తోందని ఆమె తన లేఖలో పేర్కొన్నారు. 2009లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయినప్పుడు కొడుకుగా జగన్ ఎంత మనోవేదన అనుభవించాడో అందరికీ తెలుసని, మరి 2019లో తండ్రిని కోల్పోయిన సునీత కూడా ఇదే రీతిలో మనోవేదన అనుభవించి ఉంటుందని ఎందుకు గుర్తించలేకపోతున్నారని సౌభాగ్యమ్మ తన లేఖలో ప్రస్తావించారు. సీఎం జగన్‌కు వివేకా భార్య సౌభాగ్యమ్మ లేఖ రాయడంపై వైఎస్ భాస్కర్ రెడ్డి భార్య వైఎస్ లక్ష్మి ఘాటుగా స్పందించారు. సౌభాగ్యమ్మకు లక్ష్మి ఓ లేఖాస్త్రం సంధించారు. 2009లో తండ్రిని కోల్పోయినప్పుడు జగన్ ఎంత బాధపడ్డాడో ఇప్పుడు గుర్తొస్తోందా? 2010లో కాంగ్రెస్ ప్రభుత్వం జగన్‌ను చిన్నచూపు చూసినప్పుడు పెద్ద దిక్కుగా నిలవాల్సిన మీరందరూ ఎక్కడున్నారు? మీరందరూ మీ స్వార్థం మీరు చూసుకుని జగన్ ను ఒంటరివాడ్ని చేసిప్పుడు అతడి మనోవేదన గుర్తుకురాలేదా! అని వైఎస్ లక్ష్మి నిలదీశారు. అంతేకాదు, 2011లో విజయమ్మపై వివేకాను పోటీ చేయించినప్పుడు జగన్ మనోవేదన గుర్తుకు రాలేదా! జగన్ ను ముఖ్యమంత్రిగా చూడాలని కోరుకున్నది ఎంత వాస్తవమో, 2019 మార్చి 14వ తేదీ రాత్రి అవినాశ్ రెడ్డిని ఎంపీగా గెలిపించమంటూ వివేకా ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం అంతే వాస్తవం అని వైఎస్ లక్ష్మి వివరించారు.ఈ విషయం మీ కుమార్తె సునీత కూడా వెల్లడించింది. కానీ ఇప్పుడు మాట మార్చుతూ, ఎంపీ టికెట్ కోసమే హత్య జరిగిందని అంటున్నారని మండిపడ్డారు. వైఎస్సార్, జగన్ ప్రత్యర్థులతో మీ కుమార్తె చేతులు కలిపి వారి చేతుల్లో పావుగా మారితే జగన్ మీకు ఏ విధంగా మద్దతు ఇస్తాడు? ఏమాత్రం సంబంధం లేని వాళ్లను ఈ కేసులో ఇరికించాలని ప్రయత్నిస్తుంటే జగన్ మీకు మద్దతు ఇవ్వాలా! హత్యకు కారకులు మీతోనే ఉన్నారు... దొంగే దొంగను పట్టుకోమంటే దొంగ ఎప్పటికి దొరుకుతాడు? కోర్టులో కేసు నడుస్తుంటే, హంతకుడు అంటూ మీరే మాట్లాడతారు. ఇప్పటికైనా నీ కుమార్తె సునీత, షర్మిల జగన్ ప్రత్యర్థుల కుట్ర నుంచి బయటికి వచ్చి న్యాయపోరాటం చేయాలి. మీరు చేస్తున్న ఆరోపణల వల్ల బాధపడుతన్న వారి వేదనను అర్థం చేసుకోండి. నిజం తప్పకుండా బయటికి వస్తుంది అంటూ వైఎస్ లక్ష్మి తన లేఖలో పేర్కొన్నారు.

# 29 నుంచి వైవియూలో చిత్ర శిల్పకళల ప్రదర్శన

### విసి ఆచార్య చింతా సుధాకర్



కడప వైవీయు, మేజర్ న్యూస్: లలిత కళల విద్యార్థుల నైపుణ్య తకు దర్పణంగా నిలిచేలా "డెసీని యం యాన్యువల్ ఆర్ట్ ఎగ్జిబిషన్–24" ఉంటుందని యొగివేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ అభిప్రాయం వ్యక్తం చేశారు.యోగి వేమన విశ్వవిద్యాలయం లలిత కలల విభాగం నాలుగో సంవత్సరం విద్యార్థులు సృష్టించిన చిత్రాలు,శిల్పాల ప్రదర్శన (డెసీనియం యాన్యువల్ ఆర్ట్ ఎగ్జిబిషన్–24) పోస్టర్ ను వైవీయూ వైస్ ఛాన్సిలర్ ప్రొఫెసర్ చింత సుధాకర్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వైపి వెంకటసుబ్బయ్య, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్ రఘునాథరెడ్డి,ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ రమణయ్య , ఫైన్ ఆర్ట్ విభాగాధిపతి డా. కె.మృత్యుంజ యరావుతో కలసి వైవియూలోని తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్స్ లర్ మాట్లాడుతూ ప్రతిభ కొలమాని కంగా నిలిచే ఇలాంటి కార్యక్రమాలు తోటి విద్యార్థులను ప్రోత్సహిస్తా యన్నారు. ఈనెల 29వ తేదీ నుంచి మే నెల 11 వరకు వై వి యు నూతన పరిపాలన భవనం కళా దర్శన్ ఆర్ట్ గ్యాలరీలో చిత్ర, శిల్పాల ప్రదర్శన ఉంటుందని మృత్యుం జయరావు తెలిపారు. పోస్టరు విడుదల కార్యక్రమంలో లలిత కళల విభాగం అధ్యాపకులు సిహెచ్ వెంకటేష్, బి.చిన్న రాయుడు, ఈరప్ప,ఎం. వాసవి పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

### జోరుగా టిడిపి ఎన్నికల ప్రచారం



వేంపల్లె మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా టిడిపి నేతలు ఎన్నికల ప్రచారాన్ని జోరుగా కొనసాగించారు. శుక్రవారం స్థానిక శ్రీరామనగర్, రాజారెడ్డినగర్ తదితర ప్రాంతాల్లో ప్రతి ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రవేశపెట్టిన సూపర్ 6 పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడితే అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందని, అందుకు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్. రవీంద్రనాథ్ రెడ్డి, ఎంపి అభ్యర్థి భూపేష్ రెడ్డి లకు తమ అమూల్యమైన ఓటు వేయాలని అభ్యర్థించారు. చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందని, వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రవితేజరెడ్డి, కన్వీనర్ రామమునిరెడ్డి, బిజెపి నాయకురాలు సుష్మా, టీడీపీ నాయకులు మల్లికార్జున, ఆదినారాయణ, భాస్కర్, మారుతి, శివ, నరసింహులు, బుజ్జి, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రాముని పుష్పయాగం



ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ : ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని శుక్రవారం సాయంత్రం 6:00 గంటల నుంచి టీటీడీ పర్యవేక్షణలో ఆలయ అర్చకులు శ్రీ సీతా సమేత కోదండరామస్వామి పుష్పయాగం కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేకువ జామున సుప్రభాత సేవతో మూలవిరాట్యులను మేల్కొల్పి పూజా కార్యక్రమాలు మంగళ హారతి తీర్థ ప్రసాదాలు సమర్పించడం జరిగింది. సాయంత్రం టీటీడీ పర్యవేక్షణలో వేద పండితులు శ్రీ సీతారామ లక్ష్మణ ఉత్సవమూర్తులను అత్యంత శోభాయమానంగా అలంకరించి పల్లకిపై ఆసీన్లను గావించి పాంచ రాత్ర ఆగమ ప్రకారం వైష్ణవ సంప్రదాయ పద్ధతిలో ఆలయ స్వస్తి పుణ్యా వచనము విశ్వక్సేన ఆరాధన శ్రీ సూక్త, పురుష సూక్త, లక్ష్మీ సూక్త, శ్రీమహావిష్ణు పారాయణం ప్రకారంగా ఆరాధించి భక్తిశ్రద్ధలతో పుష్పయాగం నిర్వహించడం జరిగింది. ఈపుష్ప యాగ కార్యక్రమంలో సన్నజాజి, మల్లె, సంపంగి, కనకాంబరం, చామంతి, రోజా, ముద్దబంతి, మర్వం, తులసీదళం, పలు రకాలైన పుష్పాలను ఉపయోగించి సీతారామస్వామి పుష్పయాగ నీరాజనం నిర్వహించారు. ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి రెండు టన్నుల పుష్పాలను భక్తులు స్వామివారికి సమర్పించడం జరిగింది. ప్రకృతి వైపరీత్యాల నుండి భక్తులను కాపాడాలని కోరుకుంటూ స్వామివారికి అర్చకులు పుష్పయాగ సమర్పణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. భూమాత ప్రసన్నం చేసుకునేందుకు వైష్ణవాలయాలలో పుష్పయాగం చేయడం అనవాయతిగా వస్తోంది. బ్రహ్మోత్సవాల్లో గాని పూజా కార్యక్రమాల్లో గాని పండితులు తెలిసి తెలియక తప్పులు చేసి ఉంటే ప్రాయశ్చిత్త పరిహారం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ పుష్పయాగం వల్ల సమస్త దోషాలు తొలగిపోతాయి. స్వామి వారి పుష్పయాగాన్ని తిలకించేందుకు పలు ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తొండపాలుగా రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు టీటీడీ అధికారులు పాల్గొన్నారు.



## ఇచ్చిన హామీలు అమలు పరచలేదు

### ఆర్ శ్రీనివాసులు రెడ్డి, బీటెక్ రవి



కడప సిటి మేజర్‌న్యూస్ : సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు 90శాతం నెరవేర్చామని చెప్పడం విడ్డూరం ఉందని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు ఆర్ శ్రీనివాసులు రెడ్డి, పులివెందుల నియోజకవర్గ అభ్యర్థి బీటెక్ రవి లు అన్నారు శుక్రవారం నగరంలోని స్థానిక ద్వారకా నగర్ లోని శ్రీనివాసులు రెడ్డి గృహం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు వైఎస్ జగన్ జరుగనున్న ఎన్నికలు పేదవారికి పెత్తందార్లకు జరుగుతు న్నాయని చెప్పడం విడ్డూరమన్నారు ఎన్నికల సందర్భంగా దాఖలు చేసిన తన అఫిడవిట్లో 750 కోట్లు ఆస్తి ఉన్నట్లు చూపించాడని అంత ఆస్తి ఉన్న జగన్ ఎలా పేదవాడు అవుతాడని వారు ప్రశ్నించారు దీన్ని బట్టి ఎవరు పేద వారో, ఎవరు పెత్తందార్లో ప్రజలు గమనించాలని కోరారు పెదవాడినైన తనకే ఓటు వేయాలని బీటెక్ రవి నియోజకవర్గ ప్రజలను కోరారు.

## జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తాం

### ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులకు గజమాలతో సత్కారం



రాజుపాళెం,మేజర్‌న్యూస్: టిడిపి పార్టీ అధికారంలోకి రాగానే జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించి పెండింగులో ఉన్న రైల్వే పనులను పూర్తి చేయిస్తామని కడప పార్లమెంటు ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం టంగుటూరు గ్రామంలోని సెంటర్లో ప్రొద్దుటూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి ఎంపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డిలను క్రేన్ సహాయంతో గజమాలతో సత్కారం చేశారు ఈ సందర్భంగా ప్రజలు ఉద్దేశించి ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజుల రెడ్డి ఎంపీగా తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి పాటుపడడమే కాకుండా పెండింగ్ లో ఉన్న రైల్వే పనులను పూర్తి చేసేందుకు పాటుపడతామన్నారు వివేకనంద రెడ్డి హత్య కేసు నుంచి తప్పించుకునేందుకు అవినాష్ రెడ్డి మరో మారు వైసీపీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడు అన్నారు ఇవన్నీ ప్రజలు గమనించాలన్నారు మంచికి మారుపేరుగా ఉన్న వరదరాజుల రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు ప్రజలు కోరుకునే మనిషి పెద్దాయన అన్నారు ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ అవినీతి వైసిపి పార్టీని ఓడించాలన్నారు చంద్రబాబు నాయుడు తోనే మంచి పాలన అందుతుందన్నారు గతంలో తను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రాజుపాళెంమండలంలోని అన్ని రహదారులను అభివృద్ధి చేయడమే కాకుండా రైతులకు కావలసిన ట్రాక్టర్లు వ్యవసాయ పనిముట్లను సబ్సిడీపై పెద్ద ఎత్తున అందించామన్నారు. ముందుగా వరదరాజులరెడ్డి ఆయన తనయుడు నంద్యాల కొండారెడ్డిని ఆ గ్రామ టిడిపి నాయకుడు ఖాదర్ బాషా ఘనంగా స్వాగతం పలికారు వరదరాజుల రెడ్డి ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యుడు తోట మహేశ్వర్ రెడ్డి బీసీ నేత చల్ల రాజగోపాల్ యాదవ్ కొర్రపాడు రామచంద్రారెడ్డి వెంకటరెడ్డి పరాంజనేయరెడ్డి కొట్టాల జగన్ మోహన్ రెడ్డి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం

### ఉమ్మడి అభ్యర్థి షాజహాన్‌ను గెలిపించుకుందాం అర్జె వెంకటేష్...



నిమ్మనపల్లె మేజర్ న్యూస్ : చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం, మదనపల్లి నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ భాషను గెలిపించుకుందామని నిమ్మనపల్లి మండలం, తవలం, ముష్టూరు పంచాయతీలలో తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థుల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ కోరారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆర్జే వెంకటేష్ మాట్లాడుతూ... జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత అన్ని వ్యవస్థలను నాశనం చేశాడని ముఖ్యంగా పంచాయతీ లకు కేంద్రం ప్రభుత్వంఇవ్వాల్సిన 15 ఆర్థిక సంఘం నిధులు రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించి 12 వేల కోట్ల రూపాయలను సర్పంచ్లకు తెలియకుండా దొంగలించిందని అందువలన పంచాయతీలలో సర్పంచులు వీధిలైట్లు రిపేర్ చేయడంలో గాని త్రాగునీటి వసతి కల్పించడంలో విఫలం చెందుతున్నారని ప్రజలకు దీనివలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకునే జగన్మోహన్ రెడ్డి రాజంపేట వద్ద అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోతే దానిని ఇంతవరకు నిర్మించలేదని రైతుల పట్ల కపట ప్రేమ ప్రదర్శిస్తున్నాడని తెలిపారు ఈ సందర్భంగా ఊసలదిన్నె పారేసి వారి పల్లి ఎగుపల్లిలో ఇంటింటా ప్రచారం నిర్వహించి పార్లమెంట్ అభ్యర్థిగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గారిని మదనపల్లి శాసనసభ్యులుగా షాజహాన్ భాష గారిని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు రాజన్న, సర్పంచ్ రెడ్డప్ప, మాజీ సర్పంచులు రమణ, రఫీ, జగదీష్, మాజీ ఎంపీటీసీ రెడ్డన్న, ఎల్లారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీరాములు, చంద్ర సింగ్, శ్రీపతి మాస రామకృష్ణ పెద్ద ఎత్తున తెలుగుదేశం జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్య సూత్రాలు, స్వీయ జాగ్రతలతో.. వడదెబ్బను అధిగమిద్దాం

### జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు

కడప, మేజర్‌న్యూస్ : ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా తగు ఆరోగ్య సూత్రాలు, స్వీయ జాగ్రత్తలు పాటించాలని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామ రాజు శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు. వైఎస్ఆర్ జిల్లాలో కొద్ది రోజులుగా ఎండ తీవ్రత నిప్పుల కుంపటిని తలపిస్తోందని, ఎండ తీవ్రత, వడ గాల్పులకు ప్రజలు వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలలో రోజువారీ ఉష్ణోగ్రతలు 40 నుంచి 44 డిగ్రీలగా నమోదు అవుతున్నాయన్నారు.అధిక ఉష్ణోగ్రతలు ఇదేవిధంగా మరికొద్ది రోజులు కొనసాగే అవకాశం వుందని వాతావరణ శాఖ హెచ్చరి స్తోందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు.. ఆరోగ్య సూత్రాలు పాటించాలన్నారు. వేసవికాలంలో అధిక ఉష్ణోగ్రత, వేడిగాలులు కారణంగా వచ్చే వడదెబ్బ (సన్ స్ట్రోక్), డీహైడ్రేషన్ వంటి సమస్యలు.. సాధారణంగా వచ్చే వ్యాధులు అయినా.. సరైన సమయంలో వాటికి చికిత్స తీసుకోకపోతే సమస్య ప్రాణాంతకం గా మారవచ్చన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని.. ప్రజలు వేసవిలో అనవసరంగా బయటకు రాకూడదని.. అత్యవసర పనులు ఉంటే ఉదయం పూటనే పూర్తి చేసుకోవాలన్నారు. వడదెబ్బ బారిన పడకుండా ముందు జాగ్రత్తగా గొడుగు వాడటం, తెలుపు రంగు, పలుచటి చేనేత వస్త్రాలను ధరించడం, తలకు టోపీ లేదా రుమాలు వాడటం, వేడిగాలులు తగలకుండా చూసుకోవడం వంటి జాగ్రత్తలు తప్పక పాటించాలన్నారు. ఇంటి నుంచి బయటకు వెళ్ళేముందు ఒక గ్లాసు లేదా అంతకంటే ఎక్కువసార్లు మంచి నీరు తాగడం మంచిదన్నారు. ఎండలో తిరిగే సమయంలో నిమ్మరసం, కొబ్బరి నీరు, చల్లని మంచి నీరు త్రాగడం వల్ల వడదెబ్బ నుండి రక్షించుకోగలమన్నారు. అతి శీతల పానీయములు, మంచు ముక్కలతో కూడిన ద్రావకాల వా డకం తగ్గించాలనే.. వైద్య ఆరోగ్యశాఖ అధికారుల సూచనలను, జాగ్రత్తలను తప్పక పాయించాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు తెలియజేస్తున్నారు. అటవీ పరిసర ప్రాంతాల్లో వన్యప్రాణులు, పశు పక్షాదులకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు కలగకుండా.. అక్కడక్కడా నీటి తొట్టెలు ఏర్పటు చేసి.. నీరు నిల్వ ఉండేలా చర్యలు చేపట్టాలని.. ఆటవీశాఖాధికారులకు, స్వచ్ఛంద సంస్థలకు సూచించారు. లిపశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో.. వేసవి వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి.. పాడి పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్లు మొదలైన జీవాలకు వడదెబ్బ తగలకుండా జాగ్రత్త చర్యలతో పాటు.. అన్ని పశు ఆరోగ్య కేంద్రాల వద్ద పశువులకు నీటి తొట్ల ఏర్పాటు చేయాలన్నారు.